ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

మంగళవారం 08-07 -2025 | సంపుటి: 27 సంచిక: 95 | Tuesday 08 -07- 2025 | Vol.No 27 Issue No .95 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA | www.visionandhra.in

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల



హైదరాబాద్,జూలై7 :తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు- అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

### పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్,జూలై7 : సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మిగతా 2లో..

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి



- వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం
- వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై 7 : ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి మిగతా 2లో..



## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

### అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర



హైదరాబాద్,జూలై7 : తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ-హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు- మిగతా 2లో..

## గ్రూప్-1 పై వాదనలు పూర్తి

హైదరాబాద్,జూలై7 : తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ మిగతా 2లో..

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



నిజామాబాద్,జూలై7 : తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో మిగతా 2లో..

## నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

- గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
- మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు



కరీంనగర్,జూలై7 : తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనం మిగతా 2లో..

## ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి

- క్రీడా వసతులకు నిధులు కేటాయించండి
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సిఎం వినతి



న్యూఢిల్లీ,జూలై7 : ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మిగతా 2లో..

## కెసిఆర్ తెలంగాణ జాగీరా

- ఎందుకీ అహంకారం అంటూ బండి ప్రశ్న
- మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



జగిత్యాల,జూలై7: తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి మిగతా 2లో..

## శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

- వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి
- గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దెబ్బతిన్నామని వెల్లడి
- జగన్ పరామర్శల పేర శాంతిభద్రతలకు విఘాతం
- మీడియాతో అచ్చన్నాయుడు ఆరోపణలు





న్యూఢిల్లీ,జూలై7 :గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేంద్ర పథకాలను సైతం గాలికి వదిలేసిందన్నారు. సోమవారం దిల్లీలో పర్యటించిన ఆయన.. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ-అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. కానీ, గత వైకాపా ప్రభుత్వం మాత్రం వ్యవసాయరంగాన్ని పూర్తిగా గాలికివదిలేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ దానిని గాడిన పెట్టాలంటే కేంద్రం సహకరించాలని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే మిగతా 2లో..

## అబద్ధాలతో సిఎం కాలక్షేపం



- ఆరు గ్యారెంటీలను మరిచిన ప్రభుత్వం
- ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూలై7 : సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మిగతా 2లో..

## ఎక్కడికి వెళ్లిన మనుషులను చంపడమేనా

- పల్నాడుపర్యటనలో ముగ్గురునిపొట్టన పెట్టుకున్న జగన్
- నెల్లూరు పర్యటనలో మండిపడ్డ మంత్రి లోకేశ్



మిగతా 2లో..

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి



ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలకు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# కెసిఆర్ తెలంగాణ జాగీరా

సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబం ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాన్వెంట్ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్, పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్‌ఐడీసీ అధికారులకు సూచించారు. ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్‌ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎక్కడికి వెళ్లిన మనుషులను చంపడమేనా

నెల్లూరు,జూలై7 : ప్రతిపక్షంలో ఉన్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, ఇప్పటికీ హెలికాప్టర్లలోనే తిరుగుతున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళ్తున్నారని.. పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారని మండిపడ్డారు. 'జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు' అంటూ ఫైర్ అయ్యారు. వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బ్లేడ్ బ్యాచ్‌ను, గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా అని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లు కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరి-కై-నా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు.

రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కీంలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

## గ్రూప్-1 పై వాదనలు పూర్తి

పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపి-కై-న కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

## మహిళా స్వయం సహాయక గ్రూపుల బీమా ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్,జూలై7 : మహిళా స్వయం సహయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన ఏ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది.

## నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది .కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముం దుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు- చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పల్గొన్నారు.

# ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి

మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ-లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు- తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఇకపోతే మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం

పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను



చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు.

కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?

కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని కేటీ-ఆర్ తెలిపారు.

# శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు- ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు.

ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్ వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు- ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు సన్నాహకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

# వారసత్వ హక్కుల పత్రంగా రిజిస్ట్రేషన్

## వందరూపాయల నామమాత్రపు ఫీజుతో మ్యుటేషన్ ఎపి సర్కార్ ప్రయత్నాలు

అమరావతి,జూలై7 : ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. చర్యలను వేగవంతం చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఇప్పటికే దీనిపై సిఎం అంగీకరించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో అనాలోచితంగా ప్రవేశపెట్టిన దస్త్రావేజుల రిజిస్ట్రేషన్ గందరగోళానికి దారితీసింది. కానీ ప్రస్తుతం వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేస్తారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ పక్రియ జరగనుంది. అందుకోసం డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తు చేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. అయితే వీటికి మ్యుటేషన్లు జరగడం లేదని.. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పలుమార్లు తిప్పుతున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత ఒక్క ఏడాదిలో 55 వేలకు పైగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. అదీకాక.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలనే ఉద్దేశంతో పలువురు ఉంటున్నారు. దీని వల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. దీంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో మరణ ధృవీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు.

# సంపాదకీయం

## మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ద చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కోతులు వస్తాయని కొత్త సిద్దాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో విరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు.

## స్ఫూర్తి దాయాకంగా జరిగిన 'అవోపా' టాప్ ర్యాంకర్ల 22 వ సన్మాన సభ




హైదరాబాద్ జులై ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : అవొపా బ్యాంక్‌మెన్ చాప్టర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల లోని ఇఎపిసిఇటి, నీట్, జెఇఇ (అడ్వాన్స్) - 2025 టాప్ ర్యాంకర్ల 22 వ సత్కార, సన్మాన సభ, వాసవీ సేవా కేంద్రం లక్డీకపూల్ ఖైరతాబాద్, హైదరాబాద్ లో ఆదివారంనాడు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొగ్గారపు దయానంద్ ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్రం, కాల్వ సుజాత గుప్త తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాల్గొన్నారు. గౌరవ అతిథుగా ఐవిఎఫ్ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రం, కార్యదర్శి టిపిసిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సోమ భరత్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, బండారు సుబ్బారావు సీఎండీ, సీల్వెల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, పబ్బతి వెంకట రవి కుమార్ చైర్మన్ ధనా క్రాప్ సైన్సెస్ లిమిటెడ్, ఎస్ రాజమౌళి దర్శకుడు ఆర్ఎస్ బ్రదర్స్, గండె సుధాకర్ సీఈఓ జూపిటర్ క్యాపిటల్, మలిపెద్ది శంకర్ అధ్యక్షులు అవొపా టి జి, డాక్టర్. ఆలపాటి శ్రీనగేష్ మనస్తత్వవేత్త, కార్పొరేట్ శిక్షకుడు, డా.జ్యోతుల నాగేశ్వరరావు యోగా భారత్ ఫౌండేషన్ చైర్మన్, పాలబట్ల ఆనంద్ బాబు విసిస్టా గోల్డ్ అండ్ డైమండ్స్, ఆర్ ఎస్ వి. బద్రినాథ్ మాస్టర్ ఆఫ్ సర్మనీ పాల్గొని రెండు తెలుగు రాష్ట్రాల లోని సుమారు 70 మంది వైశ్య టాప్ ర్యాంకర్స్ లను సత్కరించి,అభినందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అవొపా బ్యాంక్‌మెన్ చాప్టర్ హైదరాబాద్ అధ్యక్షుడు పి. వి. రమణయ్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పి. కె. బాలాజీ కార్యదర్శి, జి. జగ్గయ్య కార్యదర్శి, ఉప్పల నరేందర్ కోశాధికారి, కె రామానందం కన్వీనర్, టి ఎల్ వి రావు కో కన్వీనర్, వూరా బాబురావు ఉపాధ్యక్షుడు, టాప్ ర్యాంకర్స్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వాలంబన కొరకై ఇందిరా మహిళా శక్తి పథకం ఎంతగానో తోడ్పడతాయి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి జూలై 7 (విజన్ ఆంధ్ర): మహిళ శక్తి వేడుకలలో భాగంగా వివేకానంద నగర్‌లోని PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో జరిగిన కూకట్పల్లి పట్టణ మహిళా సమాఖ్య సర్కిల్-24 పరిధిలోని కూకట్పల్లి (పార్ట్), వివేకానంద నగర్ ,హైదర్ నగర్ ,ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులతో జరిపిన సమావేశంలో డీసీ గంగాధర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ రాజశేఖర్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన PAC చైర్మెన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ శక్తి వేడుకలలో భాగంగా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులతో సమావేశం జరుపుకోవడం చాలా సంతోషంగా. వడ్డీ లేని రుణాలు 2023-24 మరియు 2024-25 (2023 నుండి 2025 వరకు ఎంపిక అయిన 1447 SHG సంఘాల కు Rs.2,80,36,790/- రెండు కోట్ల ఎనభై లక్షల ముప్పై ఆరు వేల ఏడువందల తొంభై రూపాయల మంజూరు అయినవి అని, వడ్డీ లేని రుణాలు మంజూరు అయినవి అని , లోన్ మరియు ప్రమాద భీమా లభిస్తుంది అని,మహిళ శక్తీ స్కిమ్ చాలా గొప్ప స్కీమ్ అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటిమంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు అని మహిళ శక్తి స్కిమ్ కింద 1.పెట్రల్ బంక్ 2 ఎలక్ట్రికల్ బస్, 3.సోలార్ యూనిట్స్, 3.కిచెన్, 4.క్యాటరింగ్ వంటివి మొదలుగు వాటిలో లబ్ది పొందుచు అని , గ్రూప్ సభ్యులకు 1 నుండి 20 లక్షల వరకు రుణ సదుపాయం కలదు అని, వ్యక్తిగత రుణాలు 3 లక్షల నుండి 3.50 లక్షల వరకు లభించును అని,బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు పొందవచ్చునని అర్హత గల ప్రతి మహిళ ను((18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు) గ్రూపు లో చేర్చాలి అని , గ్రూపు లను బలోపేతం చేయాలని, మలేరియా మరియు డెంగ్యూ నివారణ చర్యలు అవగాహనా IEC క్యాంపులను నిర్వహించాలని ప్రతి ఒక్క మహిళా కూడా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలి అని, ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళలు కూడా అందిపుచ్చుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ,స్వయం శక్తి తో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతనదించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్,పోతుల రాజేందర్ ,MD ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్ , CO లు పాపయ్య గౌడ్, ముస్తఫా , సుజాత మరియు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లో నెలకొన్న సమస్యలపై శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే తో కలిసి పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి.జూలై 7 (విజన్ ఆంధ్ర ): శేరిలింగంపల్లి డివిజన్లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే , డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ కార్పొరేటర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, AMHO డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, UBD మేనేజర్ విక్రమ్ చంద్ర, UBD డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, UBD ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ, UBD సూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఐవిఎఫ్ 12 వ వార్షికోత్సవం

### మెగా రక్తదాన శిబిరం లో 104 యూనిట్లు సేకరణ






హైదరాబాద్ జులై 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్) : సామాజిక సేవలో దేశంలోనే అధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ కే దక్కిందని, ఐవీఎఫ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని, కేవలం వైశ్యుల కోసమే కాకుండా ఆపదలో ఉన్న వారికే అండగా నిలుస్తున్న ఐవీఎఫ్ సేవలను అందించడంలో ఎప్పుడూ ముందుంటుందని అతిథులు అభిప్రాయపడ్డారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవీఎఫ్ 12 వ వార్షికోత్సవ వేడుకల లో భాగంగా ఆదివారాంనాడు ముషీరాబాద్ లోని వైశ్య హాస్టల్ లో నిర్వహించిన సమావేసానికి ముఖ్య అతిథులుగా ఐవీఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై మాట్లాడుతూ, దేశంలోని వైశ్యులందరినీ ఏకం చేయాలని మంచి సంకల్పంతో ఐవీఎఫ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, దేశంలోనే ఐవిఎఫ్ తెలంగాణ తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం డాక్టర్ బాలు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని, ఇప్పటివరకు 4 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదైన మొట్టమొదటి సంస్థగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని వైశ్య జాతి కోసమే కాక ఆపదలో ఉన్న వారికే అండగా నిలుస్తున్న ఐవీఎఫ్ సేవలను అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు కాచం. కృష్ణమూర్తి గుప్త ఈసందర్భంగా మాట్లాడుతూ, ఉత్తమ విద్యార్థుల అభినందన, పేద వైశ్యులకు పుస్తె, మట్టల పంపిణీ వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మన దేశంలోనే ఐవిఎఫ్ సామాజిక సేవలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం డాక్టర్ బాలు నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరంలో 104 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలుపుతూ, ఈ సేకరించిన బ్లడ్ యూనిట్లను తలసీమియా సికిల్ సెల్ సొసైటీకి అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా ఐవిఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాలు చేస్తున్న సేవా కార్యక్రమం అభినందనీయమని కాచం కృష్ణమూర్తి గుప్తా ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిపాక నారాయణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్, సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నీల శ్రీధర్, సలహాదారులు ముత్యాల సత్తయ్య, ఎల్ వి కుమార్, బోనగిరి శ్రీనివాస్, కోటగిరి శ్రీధర్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల స్వప్న, ప్రధాన కార్యదర్శి లంకెపల్లి మంజుల, మణిమాల స్వాతి, వివిధ జిల్లాల ఐవిఎఫ్ ప్రతినిధులు యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సంధర్భంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను నిర్వహించిన డాక్టర్ బాలు ఇతర సభ్యులను అతిధులు సన్మానించారు.

## అతి తక్కువ సమయంలో అత్యంత వేగంగా పారాయణం చేసి రికార్డు సృష్టించటం చాలా గొప్ప విషయం



శేరిలింగంపల్లి. జూలై 7 (విజన్ ఆంధ్ర): కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ కి చెందిన డాక్టర్ సుజిత్ మోహన్ , శ్రీదివ్య దంపతుల పిల్లలు 8 ఏళ్ల కుమార్తె దృశ్య రూపం మీనన్ 6 ఏండ్ల కుమారుడు దృవీత్ మీనన్ హనుమాన్ చాలీసాను అత్యంత వేగంగా పారాయణం చేసి ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్, యంగ్ అచీవర్స్ విభాగంలో అత్యుత్తమ విజయాన్ని సాధించి, అంతర్జాతీయ కిడ్స్ ఐకాన్ అవార్డు 2025ను ప్రదానం చేసిన శుభసందర్భంగా చిన్నారులను శాలువా తో సత్కరించి ప్రత్యేకంగా అభినదించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులు అతి తక్కువ సమయంలో అత్యంత వేగంగా పారాయణం చేసి రికార్డు సృష్టించడం చాలా గొప్ప విషయం అని ,అందరికి గర్వకారణం అని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను 2 నిమిషాల కంటే తక్కువ సమయంలో మరియు దృవీత్ మీనన్ హనుమాన్ చాలీసాను పఠించే తన అద్భుతమైన సామర్థ్యంతో అందరినీ ఆశ్చర్యపరిచింది అని, ఈ అద్భుతమైన ఫీట్ ఆమె అసాధారణ జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రతను ప్రతిబింబించడమే కాకుండా, ఇంత చిన్న వయస్సులోనే ఆమె భక్తి మరియు క్రమశిక్షణను కూడా హైలైట్ చేస్తుంది. ఉచ్చారణలో స్పష్టత మరియు బలమైన ఆధ్యాత్మిక సంబంధంతో, దృశ్యా తన వయసుకు మించి ప్రతిభ మరియు దృష్టిని ప్రదర్శించింది. ఆమె సాధించిన విజయం అంకితభావం, సాంస్కృతిక విలువలు మరియు ప్రారంభ అభ్యాస శక్తికి నిదర్శనం అని కొనియాడారు. ఈ ప్రత్యేకమైన రికార్డును సృష్టించడం ద్వారా. దృశ్యా మీనన్. భారతదేశంలోని ప్రకాశవంతమైన యువ మనస్సులలో తగిన స్థానాన్ని సంపాదించింది. ఈ అసాధారణ సాధనకు ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ ఆమెను గర్వంగా సత్కరించింది అని, ఆమె భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ ఆమె నిరంతరయంగా మరిన్ని విజయాలను సాధించాలని ఆశిస్తున్నాను అని, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అని, తల్లిదండ్రులు పిల్లల దాగిన సృజనాత్మకతను వెలికి తీసి వారు ఎంచుకున్న రంగాలలో అభివృద్ధి చెంది బంగారు భవిష్యత్తు కు బాటలు వేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి, బ్రిక్ శ్రీనివాస్, అనిల్, తిరుపతి, కుమార్, శ్రీకాంత్, కరుణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి రాజ్ కుమార్ రెడ్డి

**పేట ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ ను కలిసిన భీష్మరాజ్ ఫౌండేషన్ బృందం ఆసుపత్రికి కుర్చీలు అందజేయాలని కోరిన అధికారి...సానుకూలంగా స్పందన**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 06,(విజన్ ఆంధ్ర): నారాయణపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని అక్కడి నుండి అప్పక్ పల్లి నూతన భవనంలోకి ఇటీవల మార్చారు. ఆసుపత్రి మార్పుతో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పక్ పల్లిలోని నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ ను వారి కార్యాలయంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి చర్చించారు. ఆసుపత్రి తరలించడం వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అందుకు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ స్పందిస్తూ.. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. ఆసుపత్రికి ప్రతి 15 నిమిషాలకు ఒక ఆర్టీసీ బస్సు నడుస్తుందని వివరించారు. ఆసుపత్రికి రోగుల వెంట వచ్చేవారు కూర్చునేందుకు కుర్చీలు లేవని,భీష్మరాజ్ ఫౌండేషన్ తరుపున కుర్చీలను అందజేయాలని కోరగా,అందుకు రాజ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.త్వరలోనే కుర్చీలను అందజేస్తామని హామీనిచ్చారు.డిప్యూటీ సూపరింటెండెంట్ ను కలిసిన వారిలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న,మధుసూదన్ రెడ్డి,హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు,శివరాజ్, ఎం.సంతోష్,మన్నె గోపాల్, వై.సంతోష్,నందుకుమార్, ఆశోక్,శ్రీనివాస్, నాగురావు, నర్సింహ,కృష్ణ యాదవ్, రాజు,రాము ఉన్నారు.

# నేడు ఆర్ట్స్ కాలేజిలో ఆట పోటీలకు ఎంపిక

కడప జులై 07 (విజన్ ఆంధ్ర:) జిల్లా ఫుట్‌బాల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సబ్ జూని యర్ బాలుర జిల్లా ఎంపికలు నేడు 08 వతేదీ మంగళవారం స్థాని క ఆర్ట్స్ కాలే జ్ గ్రౌండ్స్‌లో మధ్యా హ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియే షన్, జిల్లా ఫుట్ బాల్ అసోసి యేషన్ అధ్యక్షుడు డేనియల్ ప్రదీప్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలకు జనవరి 01-2012 - డిసెంబర్ 3-2013 మధ్య జన్మించిన క్రీడాకారులు మాత్రమే అర్హులని చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, జనన ధృవీ కరణ పత్రంతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఛాయా చిత్రాలను తీసుకురావాలని సూచించారు

# అమెరికా వీసాలో గెహిస్ ఇమ్మిగ్రేషన్ అంతర్జాతీయ న్యాయ సేవలు



హైదరాబాద్, జూలై 07 (విజన్ ఆంధ్ర) : అమెరికా కొత్త విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటే సమస్యలు తలెత్తే వరకు వేచి చూడకుండా వెంటనే గెహిస్ ఇమ్మిగ్రేషన్, అంతర్జాతీయ న్యాయ సేవలను సంప్రదించాలని గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ సంస్థ ఉపాధి ఆధారిత వలస, కుటుంబ ఆధారిత పిటిషన్లు, ఆశ్రయం కేసులలో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. గ్రీన్ కార్డ్ దరఖాస్తులు, బ్యాక్‌లాగ్ ఉపశమన వ్యూహాలు, హెచ్ వన్-బి వీసా సమ్మతి, పిటిషన్ మద్దతు, బహిష్కరణ లేదా ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తులకు చట్టపరమైన ప్రాతినిధ్యం అందిస్తా మన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త పూజల పేరుతో అడవిలోకి తీసుకెళ్లి హత్య..

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 07,( విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం లక్ష్మీపూర్ అటవీ ప్రాంతంలో ఆదివారం ఓ మహిళ మృతదేహం కలకలం రేపింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీకి ఇంగోలి వందన (40) అనే మహిళను భర్త శంకర్ హత్య చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సుందర్యనగర్ కాలనీకి చెందిన ఇంగోలి వందనకు ఆరోగ్యం బాగా లేదని పూజలు చేయిస్తున్న భర్త ఇంగోలి శంకర్ ఈనెల 2న లక్ష్మీపూర్ చెక్‌పోస్ట్ సమీపంలోని అటవీ ప్రాంతంలో తీసుకువచ్చాడు. అనంతరం ఆ ప్రాంతంలో కొబ్బరి కాయ,పసుపు, పెరుగుతో పూజ చేసినట్లు భార్యను నమ్మించి బండ రాళ్లతో తలపై కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. తన తండ్రిపై అనుమానం ఉందని కూతురు ఇంగోలి ప్రియాంక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అదృశ్యం కేసు నమోదయింది. ఈ మేరకు పోలీసులు శంకరన్ ను విచారించగా.. తన భార్యను తానే నమ్మించి అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు,హత్యకు సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీఎస్పీ పేర్కొన్నారు. హత్య జరిగిన ప్రదేశంలో పూజ సామాగ్రి ఉండడంతో.. క్షుద్ర పూజల నెపంతోనే భార్యను హత్య చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు అక్రమ సంబంధమే కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో టూ టౌన్ సీఐ కరుణాకర్,రూరల్ సీఐ ఫణిందర్,ఎస్సై రాధిక ఉన్నారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జూలై 11న సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ మేళా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కొరకు 2024, 2025లి సంవత్సరం ఎంపీసీ, ఎంఈసి, సిఇసి, బైపిసి, ఒకేషనల్ కంప్యూటర్స్ లో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు జూలై 11 న శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు తెలంగాణ గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల బాలుర ఆదిలాబాద్‌లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ రాజార్షి షా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో 40 కి పైగా విద్యార్థులు హెచ్ సి ఎల్ టెక్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. దీనిలో భాగంగా జూలై 11న జిల్లా లోని అర్హత గల ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ , హెచ్ సి ఎల్ ప్రతినిధి రాజేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ మరియు ప్రవేట్ కళాశాలలో ఎంపీసీ,యం. ఈ.సి. బైపిసి సి. ఈ.సి. ఒకేషనల్ కంప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ (గణితం) లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, (2) ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు (3) ఆధార్ కార్డు నకలు, (4) ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు.

పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 8074065803 /7981834205 సంప్రదించాలని పేర్కొన్నారు.

## మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని హాజీరా బేగంకు ఇఫ్లూలో అరుదైన ప్రవేశం!

నల్గొండ, జూలై 7,(విజన్ ఆంధ్ర) మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దేవరకొండ విద్యార్థిని హాజీరా బేగం (తండ్రి: మహమ్మద్ రుక్మిద్దీన్, తల్లి: ముంతాజ్ బేగం) అరుదైన ఘనత సాధించారు. 2022-25 విద్యా సంవత్సరంలో బీఎస్సీ (బి.జెడ్.సి) గ్రూప్ నుండి ఉత్తీర్ణత సాధించిన హాజీరా బేగం, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ సెంట్రల్ యూనివర్సిటీ) లో ఎం.ఎ. ఇంగ్లీష్ విభాగంలో ప్రవేశం పొందిన తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక విద్యార్థినిగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం హాజీరా బేగంను ఘనంగా సత్కరించింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. రమావత్ రవి, వైస్ ప్రిన్సిపల్ జి. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. హెచ్. లింగమయ్య, ఆంగ్ల అధ్యాపకులు డా. ఎం. ప్రభాకర్, వి. యాదయ్య తదితర అధ్యాపకులు, అధ్యాపకేతరులు ఆమెను అభినందించారు. హాజీరా బేగం సాధించిన ఈ విజయం కళాశాలకు, దేవరకొండ ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయ జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

**దారి పొడువున డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం**
**దేవాలయ అభివృద్ధికి కృషి**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 06,(విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో ఉన్న శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి శివాజీనగర్ నుండి బహార్ పేట వరకు డప్పు వాయిద్యాలు, మేళ తాళాలతో దారి పొడువున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వాహకులు తన దృష్టికి తీసుకవచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు,ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి,మన్నె గోపాల్,హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్,నర్సింహ, ఎం.సంతోష్,అశోక్, నందుకుమార్,నాగురావు, కృష్ణ యాదవ్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ఎంఆర్పిఎస్ సబ్బండ వర్గాలకు దిక్సూచి**
**సమాజం మద్దతుతోనే**
**ఎమ్మార్పీఎస్ లక్ష్యాన్ని ఛేదించింది**
**మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు**
**పి. ఆనంద్ మాదిగ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 07 ( విజన్ ఆంధ్ర ) : ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించామని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. ఆనంద్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 70 ఏళ్ల కాలంలో మాదిగలకు ఎంతో నష్టం జరిగిందని తెలిపారు. ఎంతో అన్యాయానికి, వివక్షతకు గురైనారన్నారు. వివక్షను తీసేసిన ధీరుడే మంద కృష్ణ మాదిగని గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి పెట్టినటువంటి అపర భగీరథుడు నరేంద్ర మోడీ అని తెలుపుతూ మాదిగలకు ఈ సమాజం ఎంతో రుణపడి ఉన్నదని తెలిపారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పిల్లికండ్ల ఆనంద్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద అతని విగ్రహానికి పూలమాలవేసి వివిధ కుల పెద్దలతో కలిసి ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఉత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేసి మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యమాన్ని నడిపిందంటే ఎమ్మార్పీఎస్ లో పనిచేసి ప్రాణాలు సైతం త్యాగం చేసినటువంటి నిఖార్సైన కార్యకర్తల త్యాగం అలాంటి ఉద్యమ వీరులకు జోహార్లు తెలుపుతూ వాళ్ళ త్యాగం ముందు ఏది కూడా తూగదని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా 30 సంవత్సరాలు ఈ ఉద్యమం ఇంత సుదీర్ఘంగా నడవడానికి సమాజంలో ఉండబడే అన్ని కులాల మద్దతు ఉన్నందువల్లనే ఈ జెండా పేదల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, ఎమ్మార్పీఎస్ తొలిదశ ఉద్యమంలో పనిచేసే సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా వ్యవహరిస్తున్న పెండ్యాల అనంతయ్య, దళిత సంఘాల నాయకులు జగదీష్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఎస్ నర్సింలు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు యాస్కి శిరీష, ఆర్టీసీ ఉద్యోగస్తులు గోపాల్ అశోక్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యామ్ రాజు మహిళా నాయకురాలు అన్నపూర్ణ పుష్పలత, పద్మ, సునీత, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జి శ్రీనివాస్, ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి మధు మనీ అనిల్ దారూర్ మండల ఎంఆర్పిఎస్ నాయకులు అనంతయ్య రాజు, నందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 07 ( విజన్ ఆంధ్ర ) : ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్యలు, పెన్షన్ లకు సంబంధించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సిఎంఓ ప్రజావాణికి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్‌లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**- తబిత ఆశ్రమానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత**

**- బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి**




గోదావరిఖని జూలై-07 (విజన్ ఆంధ్ర): పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సోమవారం రామగుండం రైల్వేస్టేషన్ లోని తభితా ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసారు. ఆశ్రమ చిన్నారుల అవసరాల దృష్ట్యా, వారికి బియ్యం మరియు నిత్యావసర సరుకులతో పాటు నొట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి బీజేపీ పార్టీలో సేవా భావనకు నిలువెత్తు ఉదాహరణ అన్నారు. ప్రజలలోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం దిశ గా బిజెపి పార్టీ తరుపున నిరంతరం వారు కృషి చేస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ బిజెపి సీనియర్ నాయకులు పిడుగు కృష్ణతోట కుమారస్వామి,అందె రాజకుమార్ చారి,జక్కుల నరహరి,సిలువేరు అంజి, కుడుముల సంజీవ్,కొసన సతీష్,బైరి తిరుపతి గౌడ్, ఆరేందుల లక్ష్మణ్,చిలువేరు కుమార్,జక్కన బాలు,బూడిద హర్ష,సిలారపు కళ్యాణ్ ఆశ్రమ నిర్వాహకులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు...

# జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం....

**భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి జూలై -07( విజన్ ఆంధ్ర): రానున్న 3 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో జూలై 7 నుంచి జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, జూలై-07( విజన్ ఆంధ్ర): అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ**
**-మంద కిష్ణ మాదిగ జన్మదినం**
**పూరష్కరించు కొని స్వీట్స్ పంపిణి**



గోదావరిఖని జూలై-07 (విజన్ ఆంధ్ర): పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ లో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఇరుగురాల శివకుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, మంద కిష్ణ మాదిగ జన్మదినం పూరష్కరించుకొని స్వీట్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను, సమాజానికి చేసిన సేవలను శివకుమార్ వివరించారు. ఈ కార్యక్రమం లొ ఎం ఎస్ పి కార్పొరేషన్ అధ్యక్షులు కన్నురి ధర్మ, జిల్లా నాయకులు ఇదునూరి కొమురయ్య, కార్పొరేషన్ నాయకులు రాచర్ల రాజేశం, గుడ్ల రాకేష్, డివిజన్ అధ్యక్షులు జనగామ బొడ్డు మహి, అధికార ప్రతినిధి జనగామ శివరాం, ఎమ్మార్పీఎస్ నాయకులు జనగామ రాజలింగ్, బద్రి, క్రాంతి, సంపత్, లింగ స్వామి, దుర్గ ప్రసాద్, రంజిత్ టింకుల్. తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్, జూలై 07 :( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలో జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం అందించండి

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప,జులై 07 (విజన్ ఆంధ్ర): పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు. 1) గోపవరం మండలానికి చెందిన రమాదేవి అనే మహిళ మా కుటుంబం పేరు మీద సెంటు భూమి స్థలం కూడా లేదని ఆన్లైన్లో భూమి ఉన్నట్లుగా చూపించడంతో మా ఇద్దరి కూతుర్లకు తల్లికి వందనం నగదు జమకాలేదని ఆన్లైన్లో భూమి వివరాలు తొలగించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. 2) వియన్ పల్లి మండలం ఉరుటూరు గ్రామానికి చెందిన గోపాల్ తమ కూతురికి గురుకుల పాఠశాల హాస్టల్ వసతి గృహంలో చేర్పించడానికి అనుమతి కోరుతూ అర్జీ సమర్పించారు. 3) కాశినాయన మండలం రెడ్డి కొట్టాల గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ మా ఇంటి స్థలాన్ని ఆక్రమించారని వారిపై తగు చర్యలు తీసుకొని మా ఇంటి స్థలాన్ని మాకు ఇప్పించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెంట్లవెల్లి పీహెచ్సీ ఆసుపత్రిలో ఉత్తమ వైద్య సేవలను అందిస్తున్న

## డాక్టర్ మనీషా,ఏఎన్ఎం నర్మదా, వైద్య సిబ్బంది



కొల్లాపూర్ జూలై 7 ( విజన్ ఆంధ్ర ): నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి హెచ్ సి వైద్యులు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ,డాక్టర్ మనీషా, ఏఎన్ఎం నర్మద ఆస్పత్రిలో విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది అందరూ సోమవారం మోహరం పండుగ ఉన్న పండుగను సైతం పక్కనపెట్టి విధులకు హాజరై గాయాలతో ఆస్పత్రికి వచ్చిన రోగులకు , డ్రెస్సింగ్ చేసి గాయాలకు కట్టు కట్టారు. విధుల్లో ఉన్న డాక్టర్ మనీషా ఆసుపత్రికి వచ్చిన వృద్ధులను తమ కుటుంబ సభ్యుల వలె గౌరవిస్తూ రోగులకు చక్కటి వైద్యాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనిషా మాట్లాడుతూ, మేము కష్టపడి చదువుకొని ఈ వైద్య వృత్తి లోకి వచ్చామని ,అనారోగ్యాల బారిన పడిన మండల ప్రజలకు సేవలు చేసుకునే భాగ్యం ఆ భగవంతుడు మాకు ఈ పెంట్లవెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పించాడని ,అలాగే ఆసుపత్రిలో విధుల్లో ఉన్న ఏఎన్ఎం నర్మదా నుండి వైద్య సిబ్బంది అటెండర్ సుజాత వరకు అందరూ ఆసుపత్రికి వస్తున్న రోగులను గౌరవిస్తూ చక్కటి వైద్యాన్ని అందిస్తున్నారని దీనికి కారకులు జిల్లా డీఎంహెచ్ఓ మేడం సూచనలు సలహాలు పాటిస్తున్నామని ,అలాగే డాక్టర్ విజయకుమార్ సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు మేము పాటిస్తున్నాం అని ఆమె తెలిపారు. సోమవారం మోహరం పండుగ ఉన్న పండుగను సైతం పక్కనపెట్టి హాస్పిటల్ కి వచ్చి రోగాలకు చికిత్స అందించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి పీహెచ్సీ సెంటర్ ఆసుపత్రి సిబ్బంది మండల ప్రజలు ఉన్నారు.

# సోషల్ మీడియా రీల్స్ & గంజాయికి బానిసలైన

## మైనర్ల అరెస్ట్: నల్గొండ పోలీసులు




నల్గొండ జులై 07(విజన్ ఆంధ్ర): మాదకద్రవ్యాల విక్రయం, గృహ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను నల్గొండ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో ఇద్దరు మైనర్లు, ఒక డ్రగ్స్ వ్యాపారి, మరియు ఒక మహిళ ఉన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శరత్ చంద్ర పవార్, IPS ఆదేశాల మేరకు ఈ అరెస్టులు జరిగాయి.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

17 తులాల బంగారం, 79 తులాల వెండి, 50,000 విలువైన 2 కిలోల గంజాయి, పల్సర్ NS-200 బైక్, పదునైన ఆయుధాలు (కత్తి, ఇనుప రాడ్) మొత్తం స్వాధీనం విలువ సుమారు ?20 లక్షలు కేసు వివరాలు: జూన్ 30, 2025న, రిటైర్డ్ IFS అధికారి గాలి యాదయ్య ఇంట్లో 22 తులాల బంగారం, 80 తులాల వెండి చోరీకి గురైనట్లు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు (Cr.No: 218/2025) నమోదైంది. ఈ కేసు దర్యాప్తును ఎస్పీ శరత్ చంద్ర పవార్ సీఐ, ఎస్సైలకు అప్పగించారు. జూలై 6, 2025 తెల్లవారుజామున 5:00 గంటలకు, నార్కెట్పల్లి గ్రామ శివార్లలోని రెడ్డయ్య ఫ్యాక్టరీ సమీపంలో పోలీసులు దాడి చేసి గంజాయి విక్రయానికి ప్లాన్ చేస్తున్న నలుగురు నిందితులను పట్టుకున్నారు. వారిలో ఒక మహిళ కూడా ఉంది. విచారణలో నిందితులు 2 కిలోల గంజాయిని కొనుగోలు చేసి విక్రయించి, రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడి సులువుగా డబ్బు సంపాదించాలని ప్రణాళిక వేసుకున్నట్లు అంగీకరించారు. ఎరిక్ విల్సన్ మెరీనా అనే మహిళ వారికి సహకరిస్తూ దొరికింది. నిందితుల వివరాలు: మైనర్ బాలుడు (16 సంవత్సరాలు) -9వ తరగతి చదువు మానేశాడు. మైనర్ బాలుడు (14 సంవత్సరాలు) -9వ తరగతి చదువుతున్నాడు. బాజపల్లి జోసెఫ్ (20 సంవత్సరాలు)-ఫ్లవర్ డెకరేటర్, రాజీవ్ గాంధీ నగర్, నాగోల్, హైదరాబాద్ నివాసి ఎరిక్ విల్సన్ మెరీనా (25 సంవత్సరాలు) - ప్రైవేట్ ఉద్యోగి, తట్టి అన్నారం, నాగోల్, హైదరాబాద్ నివాసి బోస్ - నాగోల్ నివాసి (పరారీలో) మాలిక్ - ఒడిశా నివాసి (పరారీలో) చట్టపరమైన చర్య: నార్కెట్పల్లి పోలీస్స్టేషన్లో CR No. 233/2025 కింద NDPS చట్టం 1985 (సవరణ 2001)లోని 8(c), 20(b)(ii)(B), మరియు 29 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయబడింది. నిందితులను కోర్టులో హాజరుపరిచారు.

నేర నేపథ్యం: మైనర్లు సహా నిందితులపై గతంలో అనేక కేసులు నమోదయ్యాయి: నార్కెట్పల్లి పీఎస్లో 5 కేసులు (4 గృహ ప్రవేశ దొంగతనాలు, 1 NDPS కేసు) జవహర్ నగర్ పీఎస్లో 1 గృహ దొంగతనం కేసు దర్యాప్తులో మైనర్లు గంజాయికి బానిసలయ్యారని, సోషల్ మీడియాలో షార్ట్-ఫారమ్ వీడియోల (రీల్స్) ద్వారా ప్రభావితమయ్యారని తేలింది. నార్కట్పల్లి ప్రాంతంలో నివసించే ఒక మైనర్ బంధువు ద్వారా ఈ ముఠా తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుంది. దొంగతనాల సమయంలో ఎదురైతే హింసను ఉపయోగించేందుకు సిద్ధంగా పదునైన ఆయుధాలను కూడా కలిగి ఉన్నారు. జిల్లా ఎస్పీ హెచ్చరిక: ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, డ్రగ్స్ సరఫరా చేసే వారిపైనే కాకుండా వాటిని వినియోగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఉద్ఘాటించారు. ప్రజా చైతన్యం: నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లు, దుకాణాలు మరియు పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో చోరీలను అరికట్టేందుకు, తెలిసిన నేరస్తులపై నిఘా ఉంచేందుకు 24 గంటలూ గస్తీ, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన హామీ ఇచ్చారు.

# సుమధురంగా సాగిన సంకీర్తన

## కళాసమితి "పాటల పల్లకి"





హైదరాబాద్ జులై 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్) : భాష సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ "సంకీర్తన కళాసమితి" నెల్లూరు వారి 99 వ కార్యక్రమం "పాటల పల్లకి" శ్రవణానందకరంగా, నేత్రపర్వంగా,సుమనోహరంగా సాగింది. ఆదివారంనాడు రవీంద్రభారతి ఆడిటోరియంలో ప్రఖ్యాత కళాకారుడు, గాయకుడు డాక్టర్. (హెచ్ సి) ఎ వి ఎస్ కృష్ణ మోహన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ 'పాటల పల్లకి' సంగీత విభావరి కార్యక్రమంలో కృష్ణ మోహన్ తో కలసి ప్రతిభగల ప్రముఖ గాయనీ గాయకుల బృందం మధుర గీతాలను సుమధురంగా ఆలపించి ప్రేక్షకులను పాటల పల్లకిలో ఊరేగించారు. అందరినీ రంజింపజేసి ప్రశంశలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందా వెంకటేష్ మేనేజింగ్ డైరెక్టర్, కాప్స్ గోల్డ్ గ్రూప్ హైదరాబాద్, హాజరై సంకీర్తన కళాసమితి ఉత్తమ పురస్కారాన్ని అందుకుని తన అభినందనలు తెలియజేశారు.విశిష్ట అతిథులుగా డాక్టర. కొండూరు హరినారాయణ రెడ్డి డాక్టర్. కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్, వి. హజరత్ బాబు మురళీకృష్ణ పిక్నిక్ ఐస్ క్రీమ్, షేక్ రియాజ్ బాషా హైదరాబాద్ లైటింగ్ హౌస్, హైరర్స్, హెచ్ ఆన్ ఆర్ కళ్యాణ మండపం, ఎన్. బలరామయ్య నాయుడు రీజనల్ చైర్మన్, ప్రపంచ తెలుగు మహాసభలు అలాగే గౌరవ అతిథిలుగా వై. శ్రీలీల జాయింట్ కమీషనర్, స్టేట్ జీ ఎస్ టి, తెలంగాణ, వాయిగండ్ల వెంకట్ సీఎండీ, వర్చుసా లైఫ్ స్పేసెస్, సన్మాన గ్రహీతలుగా డాక్టర్. ఎన్.వి. రమణా రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్, హైటెక్ ఫార్మా గ్రూప్, నెల్లూరు, డాక్టర్. జి.వి.రత్నం మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ ఆఫ్ పద్మప్రియ ఫైనాన్షియర్స్, నెల్లూరు, డాక్టర్. ఎస్.వి.రమేష్ బాబు మేనేజింగ్ డైరెక్టర్, చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నెల్లూరు, హాజరై గాయకులు పాడిన మధురమైన పాటలను ఆస్వాదిచారు. చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకుడు కృష్ణ మోహన్ ను ప్రశంశించి తమ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి అతితులను ప్రముఖులను, గాయకులను కృష్ణ మోహన్ బృందం ఘనంగా సత్కరించారు. ఈ సంగీత విభావరి కార్యక్రమంలో పాడి మెప్పించిన కళాకారులు డాక్టర్. (హెచ్ సి) ఎ వి ఎస్ కృష్ణ మోహన్, ఎస్. కనకరాజు,సిహెచ్. ప్రసాద్ బాబు, ఎ. మాలోల, వై. రంగస్వామి, దారా సురేష్, శాంతికుమార్, పి.వి.ఆర్.కె. ప్రసాద రావు, ఇ. పెంచలరెడ్డి, పావులూరి, మురళీకృష్ణ, పరంధామయ్య, కె. విజయ్ కుమార్, కె. సాయి కిరణ్, కె. రామకృష్ణ, ఖాదర్ బాషా, మాస్టర్ అక్షిత్ కుమార్, మాస్టర్ వరుణ్, శిరీష, విజయలక్ష్మి, లక్ష్మి , భాను సుభద్ర, వీణ, అంబిక లు అద్భుతంగా పాటలను ఆలపించారు. ఈ సందర్భంగా బాలాత్రిపుర సుందరి వీణపాట ఆరంగేట్రం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# గ్రీవెన్స్ డే పలు ఫిర్యాదులను పరిశీలించిన

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ IPS

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



నల్గొండ జులై 7(విజన్ ఆంధ్ర) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 68 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి గారు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి గారు తెలిపారు.

# పల్లెల్లో పడకేసిన పాలన



నిజామాబాద్ జులై07:(విజన్ ఆంధ్ర): గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది. 16 నెలలుగా పాలకవర్గాలు లేకపోవడంతో పల్లెలను పట్టించుకునేవారు కరువయ్యారు. ప్రత్యేకాధి కారులను నియమించినా వారు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పాలన గాడి తప్పింది. దీంతో అభివృద్ధి పనులు అటకెక్కాయి. కనీసం పారిశుధ్య పనులు కూడా సక్రమంగా సాగడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పల్లెల్లో స్పెషలాఫీసర్ల పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. సర్పంచ్లు లేక గ్రామ పాలన భారమంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు నుంచి పారిశుధ్యం, తాగు నీటి సమస్య, విధి దీపాలు ఇలా అన్ని బాధ్యతలు కార్యదర్శులే మోయాల్సి వస్తోంది. దీనితోడు నిధుల లేమి మరో సమస్యగా మారింది. కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. పంచాయతీ కార్యదర్శులే అత్యవసర పనులకు సొంతంగా నిధులు వెచ్చించాల్సి వస్తోంది. ఈ కారణంగా అభివృద్ధి దేవుడెరుగు.. కనీస నిర్వహణ కరువైంది. ఉమ్మడి జిల్లాలో వెయ్యికిపైగా గ్రామ పంచాయతీలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వెయ్యికి పైగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో నిజామాబాద్?లో 545, కామారెడ్డిలో 537 జీపీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం గతేడాది ఫిబ్రవరితో ముగిసింది. అప్పటి నుంచి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. దీంతో ప్రత్యేకాధికారుల పాలనల్లో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి.

సొంత ఖర్చులతో..

గతంలో సర్పంచులు ఉన్నప్పుడు నిధులు లేకున్నా.. సొంత ఖర్చులతో పనులు చేపట్టేవారు. ప్రస్తుతం జీపీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు నిధులు లేవని చేతులు ఎత్తేస్తున్నారు. దీంతో కార్మికులు కొన్ని నెలలుగా జీతాలు చెల్లించడం లేదు. ఏప్రిల్ నుంచి జీతాలు రావడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో కార్మికులు నిరసనలు చేపడుతున్నారు. అయినా అధికారులు ఏమి చేయలేని పరిస్థితి.

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

నిధులు.. పాలకవర్గాలు లేకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. చాలా గ్రామాల్లో కార్మికులు జీతాలు రాకపోవడంతో పూర్తిస్థాయిలో పనులు చేయడం లేదు. డ్రెయినేజీలు శుభ్రం చేయడం మానేశారు. నీటి సరఫరా నిలిపివేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు నిధులు లేకపోవడంతో చెత్త సేకరణ సైతం నిలిపేశారు. జీపీ ట్రాక్టర్లు, ట్యాంకర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. దీంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. అసలే వర్షాకాలం కావడంతో వ్యాధుల ముప్పు పొంచు ఉంటుంది. ఇలాంటి సమయంలో గ్రామాలను పట్టించుకునే వారు లేక పరిస్థితి అధ్వానంగా మారింది.

మంచినీరు రావడం లేదు : గ్రామంలో కుళాయిల ద్వారా తాగునీరు రావడం లేదు. దీంతో పంట పొలాలు, దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది. డ్రెయినేజీలు శుభ్రం చేయక కంపు కొడుతున్నాయి.

# వర్గీకరణతో మాదిగలకు న్యాయం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగలకు న్యాయం జరిగిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని ఏనుగొండ లో జరిగిన ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో యేండ్లు మాదిగ వర్గీకరణ కోసం పోరాటం చేసినా ఫలితం లేకపోయిందని, ఎంతో గొప్ప చదువులు చదివినా తమ వర్గానికి కాకుండా వేరే వర్గానికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు లభించాయని అందుకే ఎస్సీ వర్గీకరణ కావాలని డిమాండ్ చేశారని ఆయన గుర్తు చేశారు. గతం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా పది సంవత్సరాలు కాలయాపన చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా , ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సి రిజర్వేషన్ కోసం కమిటీ ఏర్పాటు చేసి ఎలాంటి న్యాయపరంగా సమస్యలు తలెత్తకుండా ఇబ్బందులు లేకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, అందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు, ప్రజా ప్రభుత్వం లోని అందరు ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణకు సహకరించామని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు , వృద్ధులకు , వితంతు వులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మల్లెపోగు శ్రీనివాస్, రామస్వామి, కిరణ్ కుమార్, సిహెచ్ మంజుల, ఇమ్మడి పురుషోత్తం, వెంకటేష్ గౌడ్,శాంతి కుమార్ , యాంకి రమేష్ పాల్గొన్నారు.

# ఎరువుల కొరతతో అన్నదాతల అరిగోస

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు ఫైర్



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో ఎరువుల కొరతతో అన్న దాతలు అరిగోస పడుతున్నారని, వారిని సీఎం రేవంత్ రెడ్డి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని లివైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబులి మండిపడ్డారు. రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉ న్నదని ధ్వజమెత్తారు. రేవంత్ సర్కార్లో రైతుభరోసా లేదు, రుణమాఫీ కాలేదు, చివరకు కనీసం ఒక్క బస్తా యూరియా ఇవ్వలేని దుస్థితి నెలకొన్నదని దుయ్యబట్టారు. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా కష్టాల్లో ఉన్న రైతులకు రూ.266.50కు దక్కాల్సిన యూరియా బస్తా ధర రూ.325కు పెరిగిందని ఆరోపించారు. ఎరువుల కొరతను ఆసరా.గా చేసుకొని కొందరు దళారులు బ్లాక్ మార్కెట్లో ఎక్కవ ధరకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టిసారించి రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని లిలకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు.

# అర్హులందరికి ఇండ్లు మంజూరు -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ ప్రతినిధి, విజన్ ఆంధ్ర): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయాని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హామీ ఇచ్చారు. సోమవారం ప్రజావాణిని పురస్కరించుకొని ఆయన దరఖాస్తు దారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి మొత్తం 58 దరఖాస్తులను స్వీకరించారు. వాటిలో రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన యంగలి నగేష్ తాను దివ్యాంగుడు నని, ఉండడానికి ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ ఇంటర్నెట్ సెంటర్ తో ఉపాధి పొందుతున్నానని, తనకు ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరగా తప్పనిసరిగా అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థులు అధ్యక్షులు పి. లవ కుమార్, జిల్లా సెక్రెటరీ డి. సుమ తమ దరఖాస్తు అందిస్తూ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయించాలని గురుకులాల్లో దోమతెరలు బెడ్ షీట్స్ అందించాలని విజ్ఞప్తిని అందజేశారు. రఘునాథ్ పల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన దేవేందర్ తన దరఖాస్తు అందిస్తూ తన తండ్రి ముడావత్ లింబ సర్వే నెంబర్ 310 లో 2008 సంవత్సరంలో సర్పంచ్ అనుమతి పొంది ఇంటిని నిర్మించుకోవడం జరిగిందని అట్టి అనుమతి ధ్రువీకరణ పత్రం మంజూరు చేసి ఇంటి నెంబరు ఇప్పించాలని దరఖాస్తు అందించారు. బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట కు చెందిన జిల్లా విజయలక్ష్మి తన దరఖాస్తు అందిస్తూ పాత హరిజనవాడలో సర్వే నెంబర్ 403/82, 404/82, లలో సొంత స్థలంలో గంధ మల్ల ఇస్తారి ఆక్రమించి రేకుల షెడ్డు ను అక్రమంగా నిర్మిస్తున్నారని తగిన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంత నాయక్, డిఆర్డిఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిశంఖు స్వర్గంలో తెలంగాణ ఉద్యమకారులు

## జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) : ఒకటే భాష, ఒకటే సంస్కృతి ఒకటే సాంప్రదాయం ఒకటే జీవన సరళి ఉన్నప్పటికీ ఒకే భౌగోళిక ప్రదేశంలో నివసిస్తున్నప్పటికీ .... తమదైన ప్రాంతీయ అస్తిత్వాన్ని వదలు కొనని సమూహం చేసే ఘర్షణ పడే సంఘర్షణ ఉద్యమాలకు దారితీస్తుంది. నిజాం కాలంలోనే తెలంగాణ ప్రాంతం ఒక దేశంగా ఉన్నప్పుడు తలెత్తిన ముల్కీ నాన్ ముల్కీ ఉద్యమం క్రమేణ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి దారి తీయగా తొలి మలి దశల మహత్తరమైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సాగింది. ఒకచోట నుండి మరో చోట సుమారు 50 కిలోమీటర్ల దూరంలోనే భాష యాస మాండలికం మారుతుంటాయి. ఆ విధంగా ఆంధ్ర తెలంగాణలో కూడా మనం దీనిని గమనించి, పరిగణలో తీసుకుంటే... తెలంగాణ ఉద్యమం ఆవిర్భవించడం వెనుక విశేషాలు, అంశాలు మనకు అవగతమవుతాయి. మన ఆకాంక్షలు, మన కోరికలు, మన ఆశలు, మన ఆశయాలు, మన డిమాండ్లు ఏమిటన్నది తెలిసిందే. కాగా 1969వ సంవత్సరం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఆ నాడే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపట్టడం జరిగింది. దశాబ్దాలపాటు కొనసాగిన తెలంగాణ ప్రజల ఉద్యమాలు–పోరాటాలు పదకొండు సంవత్సరాల క్రితం ఫలించాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ ప్రజల, ఉద్యమకారుల ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదు. నిజాం రాజ్యం పాలన సాగుతున్న సమయంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం జరిగింది. అదేవిధంగా మన నిధులు, మన విధులు, మన నీళ్లు... చందంగా మన ఉపాధి అవకాశాలు కూడా ఇందులో ఇమిడి ఉన్నాయి. ఒక విధంగా భౌతిక తెలంగాణ కాకుండా సామాజిక తెలంగాణ కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన మన కల అది ఇంకా సాకారం చెందలేదు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే తెలంగాణ ద్రోహులకు దాని ఫలాలు అందాయి. ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన ఉద్యమకారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారి "త్రిశంఖు స్వర్గం"లో చిక్కుకు పోయారు. ఇలాంటి స్థితిలో తెలంగాణ ప్రజలు, తెలంగాణ ఉద్యమకారులు గత పది సంవత్సరాలు పరిపాలించిన ఉద్యమ పార్టీ మోసం చేసిన కారణంగా తెలంగాణ ఏర్పాటు డిమాండ్ కు సానుకూలంగా స్పందించి, తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన జాతీయపార్టీ కాంగ్రెస్ కు గత ఎన్నికలలో సకల జనులు మద్దతు పలికారు. ఆ కారణంగా గద్దెనెక్కి ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ కూడా గత పాలకుల వలె తెలంగాణ ప్రజలతో, ఉద్యమకారులతో ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు మరో పోరాటానికి సన్నద్ధం కావాల్సిన సమయం ఆలస్యమైనప్పటికీ ఆసన్నమైంది. పోరాటమే తెలంగాణ ప్రజల ఊపిరి, తమ అస్తిత్వం కోసం దశాబ్దాల పాటు పోరాడిన చరిత్ర మనది. పాలకులు ప్రజల పట్ల, ఉద్యమకారులపట్ల అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా విజ్ఞప్తులు, వినతులు సమర్పించడం ద్వారా చిన్న చిన్న ప్రయత్నాలతో ఊబిలో దున్న వంటి ప్రభుత్వాలను కదిలించడం కష్టం. దీనికి సరైన మార్గం భావసారూప్య పార్టీలు, సంఘాలను కలుపుకుని ప్రణాళికబద్ధ వ్యూహంతో సంఘటిత మిలిటెంట్ పోరాటాలకు, ఉద్యమాలకు దిగాలి. అప్పుడే ప్రభుత్వంలో కదలిక వస్తుంది. పాలకులు మన దగ్గరికి వస్తారు అంటూ...



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ భావిస్తోంది. త్వరలో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్ట్ లో పొందుపర్చి ఇచ్చిన వాగ్దానాలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. త్వరలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఒక కార్యాచరణ పథకాన్ని అమలు చేయనుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఏ విధంగా ప్రజలు ఉద్యమకారుల వెన్నంటి వచ్చి, తమ మద్దతు, తమ సంఘీభావాన్ని ప్రకటించారో అదే విధంగా...... తెలంగాణలో జరగబోయే మరో పోరాటానికి, మరో ఉద్యమానికి అందజేయాలని కోరుకుంటోంది తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణలో సాగిన మహత్తర చారిత్రక, రైతాంగ, సాయుధ పోరాటం తెలంగాణ ప్రజల వీరోచితాన్ని ప్రపంచం ఎదుట ఆవిష్కరించింది. దీనికన్నా ముందు నిజాం రాజ్యంలో జరిగిన ముల్కి– నాన్ ముల్కి (స్థానిక– సానికేతరులు) నిరసనలు సామన్య భాహుళ్యంలో సంచలనం కలిగించకపోచకపోయినా కొద్దగా ఆలోచనను రేకెత్తించింది. ఇలాంటిని చదివి, గ్రహించిన నాటి ఫజులుల్లా కమీషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించింది. ఆంధ్రాలో తెలంగాణ ప్రాంతాన్ని కలపడం మంచిది కాదని కూడా హితవు పలికింది. సరే – ఇదిలా ఉండగా వందల నుంచి వేలాది మంది మరణానికి కారణమై ఆ తరువాత విముక్తి, విమోచన, విద్రోహం అనే అంశాలకు మాత్రమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పరిమితమైంది. చైనాలో సాగిన లాంగ్ మార్చ్, రష్యాలో జరిగిన భోషేవిక్ విప్లవ పోరాటానికి తీసిపోని తెలాంగాణ రైతాంగ సాయుధ పోరాటం – మన పాలకుల, వర్గ, మత అభిప్రాయాలకు అనుగుణంగా ఈ పోరాటం కేవలం రజాకర్–నిజాంకు వ్యతిరేకంగా సాగిన యుద్ధంగా అభివర్ణించబడింది. కొందరు దీనిని మరింత ముందుకు తీసుకునిపోయి.., హిందూ ముస్లింల మధ్య జరిగన పోరాటంగా చిత్రికరించారు. ఇప్పటికీ ఈ విషయాన్నే ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ మధ్య ఇదే అంశాన్ని తీసుకుని ఒక సినీమా కూడా రూపోందించడం, దానికి మన రాష్ట్ర ప్రభుత్వం అవార్డు కూడా ఇవ్వడం జరిగింది. ఈ సినిమాలో చరిత్రను ఏ విధంగా వక్రీకరించారో చాలా మంది తమ అభిప్రాయాలను ప్రకటించడం జరిగింది. కాగా ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మరణించిన వారికన్నా అధిక సంఖ్యలో నిజాం రాజ్యంను భారత దేశంలో కలిపిన అనంతరం జరిగిన పరిణామాల్లో ఎంతో మంది మరణించారు. ఇందులో 90 శాతం ముస్లింలే ఉండడం గమనార్హం. ఆ నాటి బందగి, షోయబుల్లా ఖాన్ మరణాలు చూసి కూడా కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సాగిన రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ ప్రజలు తమ అస్తిత్వం కోసం మహత్తర, వీరోచిత, చారిత్రామ్మక పోరాటం అనే విషయాన్ని నేడు చాలా మంది విస్మరిస్తున్నారు.

తొలి తెలంగాణ ఉద్యమం

తదనంతరం 1969లో జరిగిన తొలి తెలంగాణ ఉద్యమం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు హక్కుల గురించి, నాటి ఉమ్మడి రాష్ట్రంలో సకల జనులను, పాలకులను కదిలించింది. ఈ తొలి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం సైతం తెలంగాణ ప్రజల అస్తిత్వానికి మరో నిదర్శనం. ఈ పోరాటం కేవలం భౌతిక తెంగాణ మాత్రమే కాకుండా, సామాజిక తెలంగాణ ఆకాంక్ష కూడా ఇమిడి ఉంది. అలాగే –మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు అంశాలు కూడా ఈ ఉద్యమంతో జతకూడాయి. దశాబద్దాల పాటు జరిగిన ఈ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి వేదికగా నిలిచింది. 1969వ సంవత్సరంలో ఖమ్మం నుంచి ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభమైన తొలి తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది మ–తి చెదారు. ఎంతో మంది తమ చదువులను, తమ భవిష్యత్తును త్యాగం చేసి ఉద్యమంలో భాగస్వాములయ్యారు. మరెందరో తెలంగాణ రాష్ట్ర సాధనకు అమరవీరులై కీర్తి ప్రతిష్టలను ఆర్జించారు. తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వంలో చర్చించడానికి ఆస్కారం కల్పించారు. ఆ నాడు కొందరు విద్రోహుల వల్ల తెలంగాణ ఉద్యమం కొద్దిగా విశ్రమించింది.

మలిదశ తెలంగాణ ఉద్యమం

గత 11 సంవత్సరాల కిందట మలిదశ తెలంగాణ ఉద్యమం పాలకులలో కదిలికను తేవడమే కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేయడానికి వత్తిడి కలిగించింది. ఒకటి రెండు పార్టీలు మినహాఇస్తే అన్నీ పార్టీలు అనేక కుల, ప్రజా సంఘాలు మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాయి. ఈ ఉద్యమంలో సకల జనులు, ఉద్యోగస్తులు పాల్గొనడంతో ఉద్యమం తీవ్రతరమైంది. అనేకమంది బుద్ధిజీవులు, ప్రజాస్వామికవాదులు, వామపక్షవాదులు, ఇతర వర్గాల వారు తెలంగాణ ఉద్యమానికి మద్దతు మాత్రమే కాకుండా, సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమంలో కూడా అనేకమంది మరోసారి త్యాగాలు, బలిదానాలు చేశారు. రకరాల ఉద్యమాలు, పోరాటాల రూపంలో తెలంగాణ ప్రజల అస్తత్వం ఎలాంటిదో మరోసారి చాటి చెప్పారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు ఏదో ఒక రూపంలో ఉద్యమించారు. దశాబ్దాల నాటి తెలంగాణ ప్రజల కల సాకారం చెందింది. కానీ ఆ కల సంపూర్ణం కాలేదు. సామాజిక తెలంగాణ కోసం, త్యాగాలు, బలిదానాలు చేసిన ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు తెలంగాణ ఫలాలు అందలేదు. ద్రోహులకు మాత్రం అందాయి. ప్రస్తుతం ఆ ఫలాల కోసం జరుగుతున్న పోరాటంలో ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని వారు ముందుకు వచ్చి ఉద్యమకారుల సంఘాలను తమ నాయకత్వంలో తీసుకుని ముందుకు పోదామని చూస్తున్న దుస్థితి నెలకొంది. ఈ సమయంలో ఉద్యమకారులు జాగ్రత్తలు వహించాలి.

## అసిస్టెంట్ కమాండెంట్‌గా మిర్దాపల్లి యువకుడు



నిజామాబాద్ జూలై 07:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ ఆర్మూర్ నియోజకవర్గం ఆలూర్ మండలం మిర్దాపల్లికి చెందిన కర్ణాల రాము అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇటీవల వెలువడిన గ్రూప్–1 ఫలితాల్లో అసిస్టెంట్ కమాండెంట్ ఆఫ్ పోలీస్ ఉద్యోగం సాధించాడు. దీంతో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రామును ఘనంగా సన్మానించారు.

డీజీపీ అభినందన

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు డీజీపీ మహేష్ భగవత్ రామును ప్రత్యేకంగా అభినందించారు. తమ గ్రామానికి చెందిన యువకుడు కేంద్రప్రభుత్వ కొలువుకు ఎంపిక కావడంపై గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## 13న నగరంలో ఊర పండుగ



నిజామాబాద్ జూలై 07:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో ఆషాఢమాసంలో భాగంగా ఇందూరులో ఈ నెల 13వ తేదీన (ఆదివారం) ఊరపండుగ నిర్వహించనున్నట్లు సర్వ సమాజ కమిటీ అధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ తెలిపారు. నగరంలోని సిర్నాపల్లి గడిలో పండుగ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఊర పండుగను పురస్కరించుకొని నగరంలోని ఖిల్లా చౌరస్తా నుంచి పెద్దబజార్, ఆర్య సమాజ్, గోల్ హనుమాన్ మీదుగా వినాయక్ నగర్ వరకు గ్రామదేవతల ఊరేగింపు ఉంటుందన్నారు. మరో గ్రామ దేవత దుబ్బ వైపు తరలి వెళ్తుందని పేర్కొన్నారు. నిజామాబాద్?లోని అన్ని కుల సంఘాల సభ్యులు పండుగలో పాలు పంచుకుంటారని.. గురువారం బండారు వేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సర్వ సమాజ్? కమిటీ ప్రతినిధులు బంటు రాము, ఆదె ప్రవీణ్, కమిటీలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పశుసంవర్ధక క్రీడలు యువజన శాఖ మంత్రి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి07 : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ఒక ప్రైవేటు హోటల్లో రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు & యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నీ హరిత మినర్వా హోటల్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి మర్యాద పూర్వకంగా కలసీ మొక్కను అందజేశారు. మంత్రి కరీంనగర్ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఆల్పాహారం కోసం హోటల్ కి విచ్చేశారు.

## విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల సంస్థ చేయూత



రంగారెడ్డి బ్యూరో, జూలై 07(విజన్ ఆంధ్ర): జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా, జిల్లెడ్ చౌదరిగూడెం మండలం వీరన్నపేట గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులు, స్లేట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుకునే పిల్లలకు తమ వంతు సహాయం చేయడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దాత చేయూతకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గద్దమీది శ్రీహరి, పాఠశాల హెడ్ మాస్టర్ వీరేష్, లీగల్ అడ్వైజర్ ఏ. నర్సింగ్, ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్, పాఠశాల చైర్మన్ సంతోష, మాజీ సర్పంచ్ సలీం, లక్కాకుల బద్రయ్య, లక్కాకుల ప్రవీణ్, పాఠశాల సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్డెక్కితే జరిమానా తప్పదు ఎస్ఐ గొల్లపల్లి అనూష

జన్నారం, జులై 07 (విజన్ అంధ్ర) : కేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్డెక్కితే జరిమానా తప్పదని జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష హెచ్చరించారు. సోమవా రం రోజున ఆమె మాట్లాడుతూ ట్రాక్టర్లు పొలాలలో కేజ్ వీల్స్ పని ముగించుకొని తిరిగి వెళ్లే క్రమంలో రోడ్డు మీద కేజ్ వీల్స్ తోనే వెళ్తే జరిమానా తప్పద ని ఆమె తెలిపారు. కేజ్ వీల్స్ ములంగా రోడ్డు నష్టం, ప్రజా భద్రత,ట్రాఫిక్ నిర్వహణ సమస్యలు వుంటాయని వాటిని దృషిలో పెట్టుకొని ట్రాక్టర్లను ఖచ్చితంగా టైర్ల సహాయంతోనే రోడ్లపై వెళ్లాలని లేకుంటే మోటర్ వాహానాల చట్టం ప్రకారం జరిమా నా తప్పదని తెలిపారు.

## ప్రాధమిక వ్యవసాయ సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి !!

- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి
- ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది
- షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్
- చేగుర్ ప్రాధమిక వ్యవసాయ సంఘం గోదాం నిర్మాణానికి భూమిపూజ
- హాజరైన జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



నందిగామ,జులై 07(విజన్ ఆంధ్ర): ప్రాధమిక వ్యవసాయ సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో స్థానిక పిఏసీఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రాధమిక వ్యవసాయ సంఘం గోదాం భవన నిర్మాణం భూమిపూజ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఉమ్మడి జిల్లా డిసీసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి లు ముఖ్యాతిధులుగా హాజరై ప్రాధమిక వ్యవసాయ సంఘం గోదాం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఒక్క ఆర్థిక సంవతంలోనే వ్యవసాయ రంగానికి 21వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది వ్యవధిలోనే రాష్ట్రంలో ఉన్న 25 లక్షల రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అంతేకాకుండా కేవలం 9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతాంగానికి తమ ప్రభుత్వం రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి నేతలు రఘు నాయక్ ఇబ్రహీం,మంకాల శ్రీశైలం, తుపాకుల శేఖర్,సీతారాం,వెంకట చారి,దామోదర్ రెడ్డి,బక్కన యాదవ్, చంద్రశేఖర్,రాజశేఖర్,వేణు గోపాల్, వీరేందర్,పనుల బుచ్చయ్య,శ్రవణ్, పెబ్బే శ్రీశైలం,ఆవుల శివశంకర్,బుగ్గ సాలయ్య,కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, ప్రాధమిక వ్యవసాయ సంఘం పాలకవర్గ సభ్యులు,రైతులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో వృద్ధి చెందాలి

### సాయి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
### హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి తదితరులు



రంగారెడ్డి బ్యూరో, జూలై07(విజన్ ఆంధ్ర): రాయికల్ టోల్ గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించి, ప్రోప్రేటర్ వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రెస్టారెంట్ విజయంతంగా ముందుకు నడవాలని రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడు తోడుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కస్టమర్లకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ మన్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, శ్రీధర్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, వీరేశం గుప్తా, యాదయ్య గౌడ్, ఒగ్గుల రవి, అంచ రాజు, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, రాములు, నరేష్ యాదవ్, రవీందర్, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని తరలించ వద్దు



ఖమ్మం ఆర్సి ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో లిబిజెపి నాయకులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డినిలి కలిసి లిరోటరీ నగర్ 9వ డివిజన్ పార్కులో లిగత 30 సంవత్సరాలుగాలి ఉన్న గ్రంథాలయం తరలించాలని కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని, దీనిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేయటం జరిగింది. నిత్యం కొన్ని వందల మంది లిరిటైర్డ్ ఉద్యోగులు మరియు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రంథాలయాన్ని తరలించడం వల్ల అనేకమంది విద్యార్థులు మరియు పాఠకులు తీవ్రంగా నష్టపోతారని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ టౌన్ జనరల్ సెక్రెటరీ అంజన్న పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి.. సిఐ నాగరాజు




పేట్ బషీరాబాద్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)బీ విద్యార్థి దశ నుండే టాపిక్ పై అవగాహన కలిగి ఉండాలని అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు అన్నారు. ఈ మేరకు సోమవారం జీడిమెట్ల విలేజ్ లోని జడ్.పి. హెచ్.ఎస్ ప్రభుత్వ, పాఠశాల విద్యార్థులతో ట్రాఫిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల గ్రామం నుండి గాంధీ విగ్రహం, ఎన్ హెచ్ 44 వరకు విద్యార్థులతో వివిధ ప్లకార్డులను ప్రదర్శించి, సమాజంలో అవగాహన, ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడానికి, ట్రాఫిక్ అవగాహన నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడవపద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనల కు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక విద్యార్థి కూడా వారి కుటుంబ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనల గురించి క్షుణ్ణంగా తెలియజేయాలని వివరించారు.

# భవిష్యత్తు బాగు కోసం సమయం వృధా చేయకండి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- పదేండ్లు ఉద్యోగాలు ఇవ్వలే... ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తుంటే కోర్టులో కేసులు వేస్తుండ్రు ...
- ఉమ్మడి మహబూబ్ నగర్ విద్యార్థులు ఎందులోను వెనకబడి ఉండరాదు.. నెంబర్ వన్ గా ఎదగాలి
- ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగం నిపుతాం..
- అర్హులకే ఉద్యోగాలు వస్తాయి...
-త్వరలో రెవెన్యూ, పోలీసు శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్లు...




మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : భవిష్యత్తు బాగు కోసం ఎవరూ సమయం వృధా చేయకండి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు 75 రోజుల పాటు స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో హైదరాబాద్ ఫ్యాకల్టీ చేత ప్రత్యేక ఉచిత కోచింగ్ పొందిన వారికి ఎమ్మెల్యే స్టడీ మెటీరియల్స్ ను క్యాంపు కార్యాలయంలో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయినా వెంటనే మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పం తీసుకున్నానని అన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎందరో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్ లలో ఉన్నత స్థానంలో నిలిచారని, మీరు కూడా వారి అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. ఇప్పటికే టెట్ డిఎస్సీ పరీక్ష కోసం ఉచిత కోచింగ్ ఇచ్చామని, వారందరూ మంచి ఫలితాలు సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు రాలేదని, ఇప్పుడు మనం ఉద్యోగాలు ఇస్తుంటే కోర్టులో కేసులు వేస్తున్నారని, గ్రూప్ వన్ కూడా వారు చేసిన నిర్వాకం కారణంగా కోర్టులో పెండింగ్ లో ఉందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామని, కానీ గత ప్రభుత్వం అలసత్వం వల్ల ఏ ఒక్క ఆశయం నెరవేరలేదని వాపోయారు. చదువు మనలను నిలబెట్టి, మంచి జీవితాన్ని ఇస్తుందన్నారు. ఎప్పటికీ చదువుకు ఎక్స్పైరీ ఉండదనీ అన్నారు. నోటిఫికేషన్లు వచ్చేంతవరకు వేచి చూడకుండా ముందుగానే పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, ఇది పోటీ ప్రపంచం అనే విషయాన్ని ఎవరూ మరచిపోరాదని, ఒక్క ఉద్యోగానికి వేల సంఖ్యలో పోటీదారులు ఉంటారని వారందరిని అధిగమించి మీరు ఉద్యోగం సాధించాలన్నారు. సీరియస్ నెస్ తో చదివితేనే ఫలితం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. తెలిపారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే జీవితంలో స్థిరపడ్డట్లు కాదని , త్వరలో రెవెన్యూ , పోలీసు శాఖలో ఉద్యోగాలు భారీగా వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ శాఖల్లో ఎక్కడ ఖాళీలు ఉన్నా , నోటిఫికేషన్ల ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటు సెక్టార్ లో సైతం ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలి అని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో కోచింగ్ పొందిన మీరందరూ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాని యాదవ్, సిజె బెనహార్, మాజీ కౌన్సిలర్ అంజద్ తదితరులు పాల్గొన్నారు

# శాంతియుతంగా మొహర్రం పండగ వేడుకలు

**పట్టణం సీఐ విజయ్ కుమార్**
**పీర్ల పండగ ఊరేగింపుకు 30 మంది పోలీస్ బందోబస్త్**
**బందోబస్త్ లో ఒక సీఐ, 5మంది ఎస్ ఐ లు, 25 మంది కానిస్టేబుల్స్**
**ఫరూఖ్ నగర్ మండల పరిధిలో 26 పీర్లు ఊరేగింపు**



రంగారెడ్డి బ్యూరో, జూలై 07(విజన్ ఆంధ్ర): షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూక్నగర్ మండలంలో పీర్ల పండుగను (మొహరం) శాంతియుతంగా జరుపుకున్నారని షాద్నగర్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం పీర్ల ఊరేగింపు సందర్భంగా ఫరక్ నగర్ మండల కేంద్రంలో సీఐ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. పీర్ల ఊరేగింపు అనంతరం సిఐ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... పండుగను పురస్కరించుకొని మండలంలో 26 పీర్లను నిలబెట్టారని, అన్ని ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా, సమరస్యంగా పీర్ల పండుగ జరుపుకున్నారని ఆయన వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా ఐకమత్యంగా వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల నుసారం ఒక సీఐ, ఐదు మంది ఎస్ఐ లు, 25 మంది కానిస్టేబుల్ తో కలిపి బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా గత సంవత్సరం ఇదే సమయానికి ఇక్కడ చార్జ్ తీసుకోవడం జరిగిందని ఆయన పీర్ల ఊరేగింపు సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ బందోబస్ లో ఎస్సై శరత్, ఏ ఎస్ ఐలు, కానిస్టేబుల్స్ ఉన్నారు.

# కన్నుల పండుగగా జగన్నాథ రథోత్సవం వేడుకలు

**అంబరాన్ని అంటినా భక్తుల సంబరాలు**
**భారీగా హాజరైనా భక్తజనం**
**గంజ్ నుంచి ఆర్టీసీ కాలనీలోని దేవాలయం వరకు మూలవిరాట్ విగ్రహాల ఊరేగింపు**
**యాత్రకు సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్త్**




రంగారెడ్డి బ్యూరో, జూలై 07(విజన్ ఆంధ్ర): భక్తి పారవశ్యంలో వందలాది మంది భక్తులతో షాద్ నగర్ పట్టణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంచి. ఆషాఢ శుక్ల పక్ష విదియ సందర్భంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులతో పట్టణంలో భగవాన్ జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్ర దేవదేవిలతో కూడిన రథాలు గంజ్ నుంచి ఆర్టీసీ కాలనీలోని ఆలయం వైపుగా సాగాయి. జై జగన్నాథ్ నినాదాలతో పుర వీధులు మార్మోగాయి. ఉదయం నుండే భక్తులు రథయాత్రను వీక్షించేందుకు తరలివచ్చారు. శంకరాచార్య స్వామి నిశ్చలానంద సరస్వతి ఆశీస్సులతో గజపతి మహారాజు దివ్యసింగ్ దేవ్ చెరా పహారా ఆచారాన్ని భక్తులు నిర్వహించారు. రథమార్గాలను శుభ్రం చేసి, భక్తిశ్రద్ధలను చాటారు. అనంతరం భక్తులు తాడులతో రథాలను లాగుతూ భగవంతుని ఊరేగింపులో పాలుపంచుకున్నారు. జగన్నాథుని రథం నందిఘోష, బలభద్రుని రథం తాలధ్వజ, సుభద్ర రథం దేవిదాలన రథాలు ముందుకు కదులుతున్నప్పుడు భక్తుల కేరింతలు, శంఖారావాలు మిన్నంటాయి. రథాలను స్పర్శించినా, చూసినా మోక్షం లభిస్తుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ సంవత్సరం రథయాత్ర మరింత ఉత్సాహంగా సాగించారు. ఏడు రోజులు విడిది చేసిన అనంతరం దేవతలు బహుదా యాత్రలో భాగంగా తిరిగి ప్రధాన ఆలయానికి చేరుకుంటారని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జై జగన్నాథ స్వామి సేవ ట్రస్ట్ కళింగ కల్చరల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... జగన్నాథ రథయాత్ర కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ఇది ఆధ్యాత్మిక అనుభూతి, సాంస్కృతిక వారసత్వమని, సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ యాత్ర ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మరోసారి చాటినట్లు చెప్పబడ్డాయని వారు వివరించారు. యాత్ర సజావుగా జరగడానికి షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అందించిన బందోబస్త్ కు కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ రథయాత్రలో కమిటీ అధ్యక్షుడు శంకర్ సామ్ సాహు, దివ్య రంజన్ రాజ్, ఆక్షెయ్ కుమార్, రమేష్, బసమంత్ కుమార్ జైన, సంతోష్ జైన, జయంత్ దాస్, సుశాంత్ దాస్, ఆలయ ప్రధాన అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ. వెంకటేశ్వర్లు



వనపర్తి జిల్లా జూలై 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



కుత్బుల్లాపూర్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)బీ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సోమవారం సిఎండి శ్రీదేవి నీ కలిసి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్. ఈ మేరకు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో మౌలిక వసతులు, సరే అయిన అభివృద్ధి లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దానికి అయ్యే సుమారు ఖర్చు 12 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ప్రతిపాదనను వారు సిఎండి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే సానుకూలంగా స్పందించిన సిఎండి శ్రీదేవి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలలో, నిజాంపేట్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరి వ్యవహరిస్తున్నారని సీఎండికి వివరించారు. వారిని కట్టడి చేయకపోతే అధికారులకు, ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ విషయాన్ని విన్న సిఎండి శ్రీదేవి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులపై నిఘా ఏర్పాటు చేసి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, జులై 07 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తాను మార్క్ చేసిన ఫిర్యాదులను తిరిగి కింది స్థాయికి మార్క్ చేయకుండా ప్రత్యక్షంగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు . ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా స్థాయిలో వచ్చిన ఫిర్యాదులు జిల్లా అధికారులతో పాటు, మండల స్థాయి అధికారులకు మార్క్ చేయడం జరుగుతున్నదని అయితే అలా వచ్చిన వాటిని అధికారులు వారి స్థాయిలోనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా తిరిగి కింది స్థాయికి పంపించవద్దని, ఒకవేళ సమస్యను పరిష్కరించడంలో ఏమైనా ఇబ్బంది ఉంటే పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. రేషన్ కార్డుల దరఖాస్తులను పౌరసరఫరాల అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, రేషన్ కార్డుకు చేసుకున్న దరఖాస్తు తిరస్కరణకు గురైతే స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు వారి పరిధిలోని కేజీబీవీలను సందర్శించాలని, కేజీబీవీ లలో తక్షణ పనుల నిమిత్తం 20000 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అయితే సంబంధిత కేజీబీవిల ప్రత్యేక అధికారులు వారికి నచ్చిన పనులు కాకుండా, అవసరమైన వాటిని ప్రతిపాదించాలని సూచించారు .చాలా కేజీబీవీలలో కోతుల బెడద కారణంగా ఫెన్సింగ్ అవసరం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సిమెంట్ ఫెన్సింగ్ కు ఎక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉన్నందున, ఇతర ఫెన్సింగ్ ప్రతిపాదించాలని చెప్పారు.కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (47),జిల్లా అధికారులకు (23) వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు

# పన్నుల సేకరణతో ఆదాయం : అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణములోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే చేసి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు శనివారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 1768 ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నాయన్నారు. వాటి డిమాండ్ రూ.28.13 లక్షలు కాగా ఉన్న ప్రతీ ఒక్క షాపును సర్వే చేసి, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేయటం జరిగిందన్నారు. అంతేకాక 2025-26 సంములో 2125 షాపుల అన్నింటికీ కొలతలు విధించి 150 షాపులకు రీ- మెజర్‌మెంట్స్ చేసి, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తూ కొత్తగా 357 లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందని వివరించారు. జనగామ పట్టణములో మొత్తం అసెస్‌మెంట్స్ 15,574 ఇందులో నివాస గృహాలు-12,841ఉన్నాయని, నివాసేతర గృహాలు-1088, మిక్స్‌డ్ గృహాలు -1645 లకు గాను రూ.567.64 లక్షల డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణములో 2730 గృహాలను రీ-అసెస్‌మెంట్ చేయగా, రూ.44.89 లక్షల డిమాండ్ పెంచడం జరిగినదని, క్రొత్తగా అసెస్‌మెంట్స్ చేయుడం జరుగుచున్నదన్నారు. పట్టణములో శిథిలావస్థలో, కూలిపోయిన 65 గృహాలను గుర్తించి వాటికి రూ.28.43 లక్షలను ఆన్‌లైన్ నుండి తొలగించామన్నారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి వారి విలువ వెలకట్టలేనిది కలెక్టర్ హైమావతి




సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి07 జూలై: మహిళలలు చాలా శక్తి వంతులు, వారి పనికి వెలకట్టలేం వర్తక వ్యాపార రంగంలో సైతం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలోనీ మిట్టపల్లి గ్రామ శివారులో జిల్లా మహిళా సమాఖ్య భవనం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ముందుగా సమాఖ్య భవనం ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బాదం మొక్కను అధికారులతో కలిసి నాటారు.డిఆర్డిఒ జయదేవ్ ఆర్య ఇందిరా మహిళా శక్తి లో సాధించిన పలు విజయాలను వివరించారు.. ఈ సంవత్సరంలో ఎస్ఎచ్ జి కొత్త సంఘాల ఏర్పాటైనవి 1530, SHG నుండి జిల్లా సమాఖ్య వరకు కొత్త వారికి అధికారం. ఈ నెల 10 నుండి 16 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో వివిధ కార్యక్రమాలు చేసుకుంటాం. ఈ కార్యక్రమంలో మహిళలకు ప్రభుత్వం ఏర్పడిన తరవాత వివిధ పథకాలు గూర్చి తెలపడం, సకాలం లో బ్యాంక్ రుణాలు కట్టిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేయనుందనీ లోన్ బీమా ప్రమాద మీద అందిస్తుందనీ, సంఘాల ద్వారా ఈ సంవత్సరం లో స్కూల్ యూనిఫామ్ 78643 జతలు లకు అందజేశారు. సోలార్ విద్యుత్ హుస్నాబాద్ మండలం మడత గ్రామం లో 2 మెగా వాట్ల విద్యుత్ కి ల్యాండ్ గుర్తించాం. కోళ్ల ఫామ్ సెక్టార్ , 18లక్షల 60 వేల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్మాట్లాడుతూ...మహిళాలు చాలా శక్తి వంతులు మనోధైర్యం చాలా పెద్దది. మహిళా సంపాదించింది అంటే ఒక కుటుంబం డెవలప్ కావడానికి ముందు వరసలో ఉందని అర్థం. బిజినెస్ వైపు మహిళలు ఆలోచనలు చెయ్యాలని, మండలానికి ఒకటి పెద్ద గోడౌన్ కట్టుకుని అందులో అన్ని సదుపాయాలు కల్పించి మండల సమాఖ్య కి ఇన్కమ్ వచ్చేలా చూద్దాం. ఇంట్రెస్ట్ ఉన్న వాళ్ళకు శిక్షణ ఇప్పించి తప్పకుండా వారికి ఉపాధి పెంచేలా పనిచేస్తామని, అందరి సహకారం తో ఇంకా మంచి కార్యక్రమాలు చెయ్యాలని ఉపాధి రంగం లో ఉన్నత స్థాయిలో వెళ్ళాలని తెలిపారు. దేశ జిడిపి లో కూడా మహిళలు చాలా ముందు వరసలో ఉన్నారని మహిళలో ఇంట్లో చేస్తున్న పనికి కూడా లెక్క చేస్తే వారి శ్రమకు వెలకట్టలేం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షులు రేణుక, అదనపు డిఆర్డిఓ సుదీర్ కుమార్, సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట - వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి




వనపర్తి జిల్లా జూలై 07(విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గోపాల్పేట మండలం బుద్ధారం గండి వద్దగల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పంపిణీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చునని ఉన్నత చదువుపై దృష్టి సారించి కన్న తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో TGEWIDC ఈ రామచంద్రం, DE వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

## - సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా జూలై 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో 22 లక్షల రూపాయలతో అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలో 38 లక్షల రూపాయలతో %ుాూజూ% నిధుల నుంచి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సను సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మన పల్లెలను మనమే అభివృద్ధి చేసుకుందామనీ ఈ క్రమంలోనే నాగపూర్ రేవల్లి మండల కేంద్రాల్లో నిర్మించిన దుకాణ సముదాయాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ లోడే రఘు మండల తహసిల్దార్ లక్ష్మీదేవి ఎంపీడీవో నరసింహ ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలా రెడ్డి రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు సురేష్ గౌడ్ నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దే



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 7: దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించిన ఘనత తమకే దక్కుతుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు నార్సింగ్ మండల కేంద్ర పరిధిలోని పలు ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు, కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన వారిని గుర్తించి వారికి ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు.గ్రామాల్లో అర్హులుగా ఉండి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలలో పేర్లు లేనట్లయితే వారికి కూడా ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా ఉండాలన్నారు.. మేఇట్టి కార్యక్రమంలో నార్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా జూలై 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): నిరుద్యోగ యువత DEET (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్– తెలంగాణ) ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన DEET ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్ తో కలిసి డిట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చదువుకున్న యువత తమ చదువు, నైపుణ్యానికి సంబంధించిన ఉద్యోగం ఎక్కడ దొరుకుతుందో తెలియక నిరుద్యోగులుగా మిగిలిపోతుంటారని, అదే సమయంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతులు ఎక్కడున్నారో వెతికి పట్టుకోవడంలో వారికి ఇబ్బందులు ఉంటాయన్నారు. అందువల్లనే ఈ సమస్యను తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగికి, పారిశ్రామిక వేత్తలకు మధ్య వారధిగా ఎ.ఐ.సాంకేతికతతో DEET ను రూపొందించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువత అందరూ DEET లో లాగిన్ అయి గుర్తింపు కార్డు పొందాలని తద్వారా రానున్న 5 సంవత్సరాల్లో వనపర్తి జిల్లాలోని 10 వేల మందికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పరిశ్రమలు,వాణిజ్య శాఖ ద్వారా, రాష్ట్రంలోని యువతకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి ఉపాదిని పెంపొందించడం ద్వారా వారిని శక్తివంతం చేయడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్– తెలంగాణ DEET ను తీసుకువచ్చిందన్నారు. ఈ వినూత్న AI– ఆధారిత ఆన్లైన్ ప్లాట్ఫారమ్ ఉద్యోగార్థులకు మరియు యజమానులకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తుంది. యువత యొక్క ప్రత్యేక నైపుణ్యాలకు అనుగుణంగా జాబ్ మ్యాచింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. DEET రెజ్యూమ్ ల తయారీలో ఉద్యోగార్థులకు మార్గనిర్దేశం చేస్తుంది. DEET ఉద్యోగార్థుల విద్యా ప్రయాణాల ఆధారంగా ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్లను అందిస్తుంది. అదనంగా, ఇది అందుబాటులో ఉన్న ఇంటర్న్ షిప్లు మరియు అప్రెంటిస్షిప్ అవకాశాలను హైలైట్ చేస్తుంది.

యువకులు వారి రంగాలలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం సులభం చేస్తుంది. DEET ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది మరియు జాబ్ మేళాలను సమర్ధవంతంగా నిర్వహించడాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణలో ఒక శక్తివంతమైన ఉద్యోగ మార్కెట్ ను సృష్టిస్తుంది.యువత నైపుణ్యాలను పెంపొందించుకొనుట DEET ఉద్యోగ అవకాశాలతో వ్యక్తులను కనెక్ట్ చేయడమే కాకుండా నైపుణ్య అభివృద్ధికి విలువైన వనరులను కూడా అందిస్తుంది. నైపుణ్య అంతరాలను ట్రాక్ చేయడంలో ప్లాట్ఫారమ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది నైపుణ్య శిక్షణా కోర్సుల సమగ్ర వివరాలను అందించడానికి ఉద్యోగార్థులకు సహాయపడుతుంది మరియు పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా వారి సామర్థ్యాలను అప్గ్రేడ్ చేయడానికి వినియోగదారులకు సహాయపడుతుంది.DEET ప్లాట్ఫారమ్ వెబ్సైట్, ఆండ్రాయిడ్ IOS అప్లికేషన్ల ద్వారా యాక్సెస్ చేయవచ్చు. ఎన్రోల్మెంట్, జాబ్ పోస్టింగ్లు, జాబ్ అలర్ట్లు, హెచ్ ఆర్ లతో చాట్ చేయడం మరియు ఇంటర్వ్యూలు వంటి ఇతర ఫీచర్లతో సహా ప్రక్రియ అంతటా ఉద్యోగ అన్వేషకులకు మరియు యజమానులకు ప్లాట్ఫారమ్ వలె సహాయం చేస్తుంది. DEET ద్వారా, తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన, ఉపాధి కల్పించగల మరియు డైనమిక్ వర్క్ ఫోర్సును ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. DEET ని సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన అధికారులను అంటే పరిశ్రమల శాఖ, సాంకేతిక విద్యాశాఖ, కళాశాల విద్యాశాఖ, ఉపాధి & శిక్షణ విభాగం, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్సహకారంతో DEET వింగ్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలి

### మండల స్థాయిలో అధిక సమస్యలు పరిష్కారం కావాలి
### జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం బ్యూరో, జూలై, 07( విజన్ ఆంధ్ర ): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 2025 జనవరి నుండి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న185 ప్రజావాణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం కలిగించాలని తెలిపారు. జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్ధవంతంగా చేపట్టాలని, ప్రజల సమస్యలు చాలా వరకు మండలంలోనే పరిష్కారం కావాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక అడుగు ముందుకు వేసి పని చేయాలని అన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో



ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ ను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి చెక్ లిస్ట్ తయారు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్ బ్యాక్ అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీ వాసులు సర్వే నెంబర్ 147, 148, 149 లో గత 11 ఏళ్లుగా భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ 2 వేల కుటుంబాలకు వంద గజాలు చొప్పున ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, త్రాగునీరు, కరెంట్ వంటి మౌళిక వసతులు కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రజలు పడుతున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పర్వత నాగమణి తన కుమారుడు శ్రీరామ్ 6వ తరగతి చదువుతున్నాడని, నాయకన్ గూడెం గురుకులంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, బీసీ సంక్షేమ శాఖ ఆర్.సి.ఓ. రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన చల్లా తిరుపతమ్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన ఎం. మల్లేశ్వరి తాను పిజి డిప్లమా కంప్యూటర్ చేసి ఉన్నానని, ప్రైవేట్ కంపెనీలో ఐదు సంవత్సరాల పాటు పని చేశానని, ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ అసిస్టెంట్ గా పని చేశానని, పిఎంకేవివై సర్టిఫికెట్ ఉందని, ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మండలం గండగలపాడు గ్రామ ప్రజలు జాతీయ రహదారి వల్ల భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన భూములకు వెళ్లేందుకు మార్గం లేదని, జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు, పంట కాలువలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ ఖమ్మంకు రాస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పది రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం రైల్వే కాలనీ గ్రామస్తులు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనం రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూములలో నిర్మించాలని, జి.పి. భవనం నిర్మాణం కోసం ప్రైవేటు స్థలాలను సేకరించవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ గరీమగ్రవాల్ జిల్లా కలెక్టర్ హైమావతి కలిసి తనిఖీ



సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి 07 జూలై : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల హుస్నాబాద్నియోజకవర్గంలో మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని స్టోర్ ను పరిశీలిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే వాడాలని కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని తెలిపారు. స్టాక్ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ప్రతి వంట విద్యార్థులకు రుచికరమైన అందించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల చదువు, భోజనం విషయంలో రాజు పడవద్దు అని విధుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదవాలని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గట్టి పునాది అని సూచించారు.

# బడి పిల్లలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

### బస్సు సౌకర్యం కలిగించకుంటే దశలవారీగా వివిధ రకాలుగా పోరాటం చేస్తాము: కొత్తూరు రవీందర్




భూపాలపల్లి జిల్లా 07 జూలై (విజన్ ఆంధ్ర): బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర ఛైర్మెన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా కె. రవీందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు రావాలంటే బడిబాట కార్యక్రమం తో పాటుగా ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గత నెలలో కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో భాగంగా విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేని కారణంగా ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా ఈ విషయం పట్ల ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజులలో బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ మరియు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించేంతవరకు వివిధ రకాల కార్యక్రమాలతో ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొజ్జ పెల్లి మహర్షి మరియు నాయకులు పుల్ల అశోక్ పాల్గొన్నారు

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలి
# జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం ఆర్ సి,, జూలై, 07 ( విజన్ ఆంధ్ర): తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ను, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో నిలిపి వేసిన వారికి మరో అవకాశం కల్పిస్తూ 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పని చేస్తుందని అన్నారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ స్కూల్ 10వ తరగతి, 15 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లభిస్తుందని అన్నారు. ఓపెన్ స్కూల్ నందు తరగతులు సెలవు దినాల్లో ఉంటాయని, రెగ్యులర్ గా బయట పనులు చేసుకుంటూ చదువుకోవచ్చని, 10వ తరగతి ఫీజు 1500, ఇంటర్ ఫీజు 1800 రూపాయల లోపు ఉంటుందని అన్నారు. ఈ ఫీజుతో పాఠ్య పుస్తకాలను సైతం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ బుక్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డి.డి. అనిల్,సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ సాదిక్ అలి

ఖమ్మం బ్యూరో, జూలై 07( విజన్ ఆంధ్ర ): శాంతి భద్రతలను పరిరక్షిస్తు పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తూ...తెలంగాణ సర్కార్ వడివడిగా అడుగులు ముందుకు వేస్తూ... శభాష్ పోలీస్ అంటూ ప్రజల చేత ప్రశంసలు అందుకుంటుంది.. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ వద్ద అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని ఆధునీకరించి ప్రజలకు విశేష సేవలను అందిస్తున్న తెలంగాణ సర్కార్ కు రాజ్యాంగ పరిరక్షణ వేదిక అభినందనలు తెలిపింది. ఈసందర్భంగా సంస్థ జాతీయ ఫౌండర్, అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, సీఐ రాజు లను శాలువాతో ఘనంగా సత్కరించారు..ఈమేరకు సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ...ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ కు అదనపు గదుల నిర్మాణంను మెట్రో పాలిటన్ నగరాలకు ధీటుగా ఆధునీకరించి అత్యాధునిక హంగులతో రూపుదిద్దిన కాంగ్రెస్ ప్రభుత్వంకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.. ప్రజల సౌకర్యార్థం కార్పొరేట్ తరహాలో



నిర్మాణం జరిగిన నూతన పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు లను సత్కరించుకోవడం జరిగిందని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, తిరుమలయపాలెం రాజ్యాంగ పరి రక్షణ వేదిక మండల అధ్యక్షులు సయ్యద్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖలో మెరుగైన సేవలందిస్తున్నాం సకాలంలో టాక్స్ లు చెల్లించండి

### ఉమ్మడి జిల్లా డిప్యూటీ రవాణా శాఖ అధికారి వెంకటరమణ

సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి: ఉమ్మడి జిల్లాలో అందరికీ మెరుగైన రవాణా శాఖ సేవలుఅందిస్తున్నాం వాహనదారులు సకాలంలో టాక్స్ లు చెల్లించాలిఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తాం మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా సేవలు పొందాలి .మెదక్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ రవాణా శాఖ అధికారి వెంకటరమణ గారురవాణా శాఖ పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని మెదక్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ రవాణా శాఖ అధికారి వెంకటరమణ గారు అన్నారు. సోమవారం సిద్దిపేట రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రజలు రవాణా శాఖ కార్యాలయానికి వచ్చి సేవలను పొందాలన్నారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ కింద స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామన్నారు. ఫిట్నెస్



లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో ఎక్కువ మందిని ఎక్కిస్తే శాఖ పరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను తప్పకుండాపాటించాలన్నారు. ఆయన వెంట జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఏవో నజీర్ తదితరులు ఉన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మినీ ఇండియా: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 7 (విజన్ ఆంధ్ర) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం



ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లో భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే మినీ ఇండియా అని అన్నారు. ఇలా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని చెప్పుకుంటుంటే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. నిరుద్యోగులకు, నిరుపేదలకు ఉపాధికల్పన స్థావరంగా కుత్బుల్లాపూర్ మారిందాన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు...

# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

జన్నారం, జులై 07 (విజన్ అంధ్ర) : బాబు జగ్జీవన్ రామ్ కు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆ ధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం రోజున జన్నారం మండల కేంద్రంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల ను నిర్వహించారు. బాబు జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షే మం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సం స్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవ న్ రామ్ అని ఆయన చేసిన సేవలను కొనియాడా రు. ఈ కార్యక్రమంలో కొండుకూరి రాజు , లింగం పెల్లి రాజ లింగం, కె ప్రశాంత్, జంగం రవి, దుమల్ల ఎల్లయ్య, ముల్కల రమేష్, జిలకర హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# చుక్క రమేష్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే...

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...
మా నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం..
ఇది ప్రజాస్వామ్యమా ? లేక పోలీస్ రాజ్యాంగమా..?
బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర శాంతియుత ప్రజా నిరసన...
రాష్ట్రంలో ఇందిర ఎమర్జెన్సీ...
ములుగులో సీతక్క ఎమర్జెన్సీ...
జిల్లాల్లో ప్రజాస్వామ్యం జాడే లేదు
కాంగ్రెస్ నాయకుల వేధింపులకు
ఇప్పటికే ముగ్గురు బలి.
కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తే అరెస్టులు చేయడం దురదృష్టకరం...
సిటీ పోలీస్ యాక్ట్ ప్రతిపక్షానికేనా...
కాంగ్రెస్ నాయకులు ర్యాలీ తీసి బానసంచా కాలుస్తే యాక్టు వర్తించదా...
ములుగు నియోజకవర్గ ఇంచార్జి "బడే నాగజ్యోతి ".



ములుగు జూలై 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వల్ల ముగ్గురు బలిదానం కావడం జరిగిందని దాంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక దందాలు అవినీతి అక్రమాలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు . తాడ్వాయి మండలంలోని ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అనర్హులకు ఇండ్లు ఇచ్చారని వార్త రాసిన జర్నలిస్టుపై భౌతిక దాడి చేసి ప్రశ్నించిన యువకుల మీద కేసులు పెట్టి, సోషల్ మీడియా వారియర్స్ మీద వేదింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే 70 పైగా కేసులు కాంగ్రెస్ నాయకులు చేపించారని ఆమె ఆరోపించారు. ఏటూరునాగారం మండలం రోయ్యూరు గ్రామంలో గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు , పోలీసులు దాడులు చేసి వారి గుడిసెలను దగ్ధం చేయడం వంటివి జిల్లాలలో జరుగుతున్నాయని జిల్లాలలో ప్రజాస్వామ్యం బతికే ఉందా ? లేదా ! తెలియడం లేదని అన్నారు .చనిపోయిన చుక్క రమేష్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు పక్క ఇల్లు , 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో అవకతవకలు జరిగాయని ప్రశ్నించిన యువకుడు చుక్క రమేష్ ను కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేసి తప్పుడు కేసులు నమోదు చేస్తామని ఇబ్బంది చేసినందుకుగాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించాడు. మనస్థాపంతో చనిపోతున్నా అని సూసైడ్ నోట్ రాసి మరి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. కొందరి కాంగ్రెస్ నాయకుల పేర్లు రాసి చనిపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు, జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అవినీతి అక్రమాల పెరిగిపోయాయని, ప్రశ్నించిన వ్యక్తుల మీద దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి....

మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా? ఇది అసలు ప్రజాస్వామ్యమా లేదా? పోలీస్ రాజ్య మా... ! ములుగు జిల్లాలలో అవినీతి అక్రమాల గురించి ప్రశ్నిస్తున్నందుకు మానాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు.

మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మాట్లాడుతూ....

శాంతి భద్రతలను గాలికి వదిలేసి కాంగ్రెస్ నాయకుల కు ప్రైవేట్ సైన్యం లాగా పోలీసు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. జిల్లాలలో 11 మండలాల్లో మా నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై రుద్రమదేవి అశోక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్క రమేష్, లింగాల రమణారెడ్డి,జిల్లా నాయకులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు,ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారనీ తెలిపారు.



# జిటిఏ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వం



చేవెళ్ల,జులై 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జిటిఏ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిటిఏ జిల్లా అధ్యక్షులు ఎస్. నరసింహ హాజరై సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, బదిలీలతో కూడిన అన్ని క్యాడర్లలో ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిటిఏ ప్రభుత్వ ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుధాకర్ కార్యవర్గ సభ్యులు జి.వి. రమణ కుమార్, జె. రజినీకాంత్ రెడ్డి, బి. వీరన్న, టి. సునీత పాఠశాల ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లగూడ బ్రిడ్జిని పూర్తి చేయాలి..

### – మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు



చేవెళ్ల,జులై 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని చర్లగూడ గ్రామ బ్రిడ్జి పూర్తిచేయాలని గ్రామస్తులు.. మాల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ఏవో రాజశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు మాట్లాడుతూ... షాబాద్ మెయిన్ రోడ్ నుండి ఆస్పల్లి గూడ రోడ్డు చర్లగూడ నుండి చెరువు కట్ట వరకు రూ. 9 కోట్ల మంజూరై మూడు సంవత్సరాలు గడుస్తున్న 30 శాతం పనులు కూడా పూర్తికాలేవన్నారు. అసంపూర్ణంగా ఉండడంలో జాప్యం ఏమిటి అని ప్రశ్నించారు. బ్రిడ్జి అసంపూర్ణంగా ఉండడంతో విద్యార్థులు, రైతులు, ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. బ్రిడ్జి పూర్తి చేసే విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్, సత్యనారాయణ మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి

టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పై హనుమకొండ, వరంగల్ జిల్లా ల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశం




హనుమకొండ జిల్లా ప్రతీనిధి జులై 7 ( విజన్ ఆంధ్ర ) : క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. ఇందులో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు వీఎంఎస్ఎస్వై , పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 204979 మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, అందులో 5389మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని, ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ.20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు. ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



కారేపల్లి,జులై 07(విజన్ ఆంధ్ర): తమతో పాటు చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు 10వ తరగతి స్నేహితులు.కారేపల్లి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన బాధావత్ వీరన్న (36) గత నెల 6 న అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు, తమతో పాటు మాదారం కె.వి విద్యానికేతన్ లో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులందరూ కలిసి రూ. 1 లక్ష 3 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఆ పైకాన్ని స్నేహితుడి భార్య కవిత పేరు మీద మాదారం ఎస్బిఐ నందు గ్రామ పెద్దల సమక్షంలో ఫిక్స్డ్ డిపాజిట్ చేయించారు.ఎన్నారై స్టూడెంట్స్ వద్దే ఉపేందర్,ఉన్నం ఉపేందర్,ఉదయ్ కుమార్, నాగండ్ల లక్ష్మణ్,స్పందన,రజిని,పావని,రమేష్ నరేష్,సత్యనారాయణ, సురేష్,లచ్చు,వీరు,బాలు,నాగేష్, చక్రం వీరన్న,గోవిందు,ఉమారావు,కోటేష్, డా.రవి, కిషోర్,రఘు,బోడ రమేష్,రాంబాబు, రాజేష్,పోలీస్ రమేష్ తదితరులు సహాయం అందజేశారు.

## కేసు విషయంలో జాప్యం జరగకుండా చూడాలి

### ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేయాలి: ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి జిల్లా 07 జూలై (విజన్ ఆంధ్ర): సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పోలీసులు మరియు అధికారులు పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలనీ పేర్కొన్నారు.

## గండి రామన్న దత్త సాయి బాబా ఆలయంలో గురు పౌర్ణ వేడుకల కరపత్రం ఆవిష్కరణ...

నిర్మల్ జులై 7 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ గండి రామన్న దత్త సాయిబాబా ఆలయంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలకు దేవాదాయ ధర్మదాయ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ గంగోని భూరజ్, కార్యనిర్వాహణ అధికారి రమేష్ తెలిపారు. సోమవారం ఆలయంలో వేడుకల ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించారు. ఈనెల 8వ తేదీన గురు పౌర్ణమి ఉత్సవాలు, అఖండ సాయి నామం భజన ప్రారంభమవుతుందని 9వ తేదీ మంగళ స్నానం, అర్చన, 10వ తేదీ పౌర్ణమి రోజున బాబా విగ్రహానికి అభిషేకాలు తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.

# వర్గీకరణతో మాదిగలకు న్యాయం

### - ఎమ్మార్పీఎస్ నాయకుడు కొజెంకి యాదయ్య
### - చేవెళ్లలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



చేవెళ్ల, జులై 07 (విజన్ ఆంధ్ర): ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరిగిందని చేవెళ్ల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొజెంక్కి యాదయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సందర్భంగా సోమవారం చేవెళ్ల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు కొజెంక్కి యాదయ్య హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో యేండ్లు మాదిగ వర్గీకరణ కోసం పోరాటం చేసినా ఫలితం లేకపోయిందని, ఎంతో గొప్ప చదువులు చదివినా తమ వర్గానికి కాకుండా వేరే వర్గానికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు లభించాయని అందుకే ఎస్సీ వర్గీకరణ కావాలని డిమాండ్ చేశారని ఆయన గుర్తు చేశారు. గతం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా పది సంవత్సరాలు కాలయాపన చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సి రిజర్వేషన్ కోసం కమిటీ ఏర్పాటు చేసి ఎలాంటి న్యాయపరంగా సమస్యలు తలెత్తకుండా, ఇబ్బందులు లేకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందని.. అందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు, ప్రజా ప్రభుత్వంలోని అందరు ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణకు సహకరించారని గుర్తు చేశారు. ఎస్సీలు ఓటు బ్యాంకు మాత్రమే కాదని, రాజ్యాధికారం చేపట్టే దిశగా అన్నింట అభివృద్ధి సాధించాలని ఐక్యంగా ఉంటూ నిరూపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని సంఘం సభ్యులతో కలిసి కేక్ చేశారు. ఒకరికి ఒకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గ ప్రసాద్, సుదర్శన్, అగ్రపల్లి సాయి, అశోక్, సాయన్న, సత్యనారాయణ, యాదయ్య, మాణిక్యం, శ్రీనివాస్, మహేందర్ వెంకటయ్య, మల్లేష్, నవీన్, ప్రకాష్, బాలు, సురేష్, అభిషేక్, ప్రవీణ్, శివప్రసాద్, సురేష్, దయాకర్, బుచ్చయ్య, సుధాకర్, బాల్ రాజ్, నరేష్, చేవెళ్ల రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుకు స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

### అల్లిపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన కలెక్టర్



ఖమ్మం, జూలై, 07 (విజన్ ఆంధ్ర ): ప్రజావాణిలో అందించిన దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత లబ్ధిదారునికి అల్లిపురంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయించి సమస్యను పరిష్కరించారు. ఖమ్మం మండలం ముస్తఫానగర్ కు చెందిన తుపాకుల శైలజకు 2022 లో వైయస్సార్ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాగా, అప్పుడు అనారోగ్య కారణాల వల్ల ఇల్లు తీసుకోలేక పోయామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసి, ఖమ్మం మండలం అల్లీపురం నందు నిర్మించబడిన ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు) నందు డి3 బ్లాక్ లో జి1 ఇంటిని తుపాకుల శైలజకు కేటాయించారు. కలెక్టరేట్ లో, కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి పట్టా ధృవపత్రంను తుపాకుల శైలజ దంపతులకు సోమవారం అందజేశారు. ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన రోజే ఆ సమస్య పరిష్కారమై డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించినందుకు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, నిబంధనల మేరకు ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.

## "విజయామాత" గాను శ్రీ భద్రకాళి అమ్మవారు

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 7 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పన్నెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 05-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని "బలాకా" గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని "విజయామాత" గాను అలంకరించి



పూజారాధనలు జరిపారు.

దశమహావిద్యలలో అద్యవిద్యయైన కాళ సపర్యా క్రమంలో ద్వాదశికి అధిదేవత బలాకా. ఈ బలాకా అమ్మవారు భద్రకాళి అమ్మవారి భక్తుల యొక్క శత్రువులపై పిడుగుల వర్షాన్ని కురిపించి శత్రు నాశనం చేస్తుంది. విజయా అమ్మవారి భద్రకాళీ భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తుంది. కావున భక్తులు బలాకా అమ్మవారిని విజయా అమ్మవారిని శత్రునాశనం మరియు విజయప్రాప్తి కోసం ఆరాధిస్తారు.

# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి







నిజామాబాద్, జూలై 07 :( విజన్ ఆంధ్ర) ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయోత్సవ సంబరాల సన్నద్ధత, కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు, 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్ లు, ఆర్టీసీలో అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జులై 9న ఒకరోజు సమ్మెకు పిలుపు

## కార్మికులు ఒక్కరోజు సమ్మెకు దూరంగా ఉండాలి.




భూపాలపల్లి జిల్లా 09 జులై (విజన్ ఆంధ్ర): కార్మికులు ఒక్కరోజు సమ్మెకు దూరంగా ఉండాలని OC-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు ఇతర గనుల మేనేజర్ లు ఉద్యోగులకు అవగాహన కల్పించే విదంగా మాట్లాడారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9 వ తేదీన ఒక్క రోజు సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందని కానీ ఈ సమ్మెలో అత్యధిక డిమాండ్లు సింగరేణి ఉద్యోగులకు సంబంధించినవి కావనీ సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావని తెలిపారు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అటువంటి అప్పుడు సింగరేణి కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన అవసరం లేదని .అన్నారు. వివిధ కారణాల వల్ల ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిలో కొంత వెనుకబడి ఉన్నామని ఆయన తెలిపారు. వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందనే విషయం ఉద్యోగులకు తెలిసిందేనని లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పాటును అందిస్తుందని నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ కంపెనీకి సహకరించాల్సిన అవసరం ఉందని వారు ఉద్యోగులకు తెలియజేశారు. ఈ ఒక్క రోజు సమ్మె తో ఉద్యోగులు ఆర్థికంగా చాలా నష్ట పోతారని కావున ఉద్యోగులు ఎవరు కూడా సమ్మె లో పాల్గొనకూడదని వారు తెలియజేశారు.

# కేంద్రం రైతు, కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా జులై 9 దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

## అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏ ఐ యు కె ఎస్) రాష్ట్ర కార్యదర్శి బి దేవారం పిలుపు




నిజామాబాద్ జులై 07( విజన్ ఆంధ్ర): కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా రైతు కార్మిక జాతీయ సంఘాల పిలుపు మేరకు జరగనున్న జులై 9 దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏ ఐయు కె ఎస్) రాష్ట్ర కార్యదర్శి బి దేవారం పిలుపును ఇచ్చారు.సోమవారం నిజామాబాదులోని ఎన్ ఆర్ భవన్ లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి దేవారం. మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించి వ్యవసాయరంగాన్ని పరిశ్రమలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షేమములోకి నిలబడ్డదన్నారు. నేడు రైతు అన్నమో రామచంద్ర అనాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఎరువులు, యంత్ర పరికరాలు పూర్తిగా సబ్సిడీ ఎత్తేసి రైతును నిండా ముంచారన్నారు. కార్పొరేట్ల అప్పులను రద్దు చేసిన మోడీ వ్యవసాయ రంగంలో రైతన్నలకి రుణమాఫీ లాంటివి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఢిల్లీ రైతాంగ పోరాటానికి తలవగ్గిన మోడీ సమస్యల పరిష్కారానికి రాతపూర్వక హామీ ఇచ్చి ఇప్పుడు నమ్మక ద్రోహానికి పాల్పడి మోసం చేశాడన్నారు. రైతాంగం తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడవలసిన అవసరం ఉందన్నారు.నూతన జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక మోర్తాడ్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా ప్రథమ మహాసభలో అఖిలభారత ఐక్య రైతు సంగం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలియజేసారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్ సురేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.పరమేష్, యు.రాజన్న, జి నడిపి నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బి బాబన్న, కార్యదర్శులుగా ఆర్ దామోదర్, బి కిషన్, ఏపీ గంగారాం, కోశాధికారిగా ఏం లింబాద్రి లతోపాటు 21 మందితో నూతన కార్యవర్గం ఏర్పాటయింది అన్నారు.విలేకరుల సమావేశంలో అధ్యక్షులు ఎస్ సురేష్, ప్రధాన కార్యదర్శి బి. బాబన్న, ఉపాధ్యక్షులు యు రాజన్న జిలకర నడిపి నర్సయ్య, సహాయ కార్యదర్శులు దామోదర్, బి కిషన్, కోశాధికారి ఏం లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్లు కరపత్రాన్ని ఆవిష్కరణ

## నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు: కలెక్టర్ రాహుల్ శర్మ.



భూపాలపల్లి జిల్లా 07 జూలై (విజన్ ఆంధ్ర): ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిలస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు https://navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. అర్హతలు:ఏ విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలి. 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు. ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు. లిపరీక్షా నిర్వహణ తేదీ:ఏ డిసెంబర్ 13, 2025 విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 9110782213, 7993263431 హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 అతిఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, అభినందించి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 7: అతి ఉత్కృష్ట సేవా పథక్ ఎంపికైన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్,మర్యాదపూర్వకంగా సిపి మేడం కలిశారు సందర్భంగా స ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ అతి ఉత్కృష్ట సేవా పథక్ త్వరలో అందజేస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచే అధికారులను సిబ్బందిని గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, సేవా పతకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలాసేవలుఅందించడానికి అందుబాటులో ఉండాలని తెలిపారు. మరియు ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి ఏదో ఒక రోజు తప్పకుండా డిపార్ట్మెంట్లో గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇలాంటి రిమార్క్ లేకుండా 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న విద్యాసాగర్ కు సేవా పథకానికి ఎంపిక కావడం జరిగింది

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



మహబూబ్ నగర్, (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో వివిధ అంశాలపై సూచనలు చేశారు వర్షాకాలంలో వన మహోత్సవం కార్యక్రమం లో బాగంగా మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు నిర్ణయించిన లక్ష్యం మేరకు ఈ నెల 10వ తేది లోగా వంద శాతం గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్దేశించిన యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాల వ్యాపారి ఇంట్లో చోరీ చేసిన ముగ్గురు నిందితులు అరెస్ట్...



కుత్బుల్లాపూర్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)బీ పాల వ్యాపారి ఇంట్లో చోరీ చేసిన నిందితులను జీడిమెట్ల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ నాయక్ నగర్ కు చెందిన సంగమేశ్ వయస్సు (35) వృత్తి పాల వ్యాపారం. కాగా ఇతను ఈ నెల 2వ తారీఖున పటాన్చెరువులో ఓ ఫంక్షన్ కు వెళ్ళాడు. ఫంక్షన్ కు వెళ్తున్న క్రమంలో ఎస్సార్ నాయక్ నగర్ లో తన ఇంటి వద్ద ఉన్న వారికి ఫోన్ చేసి తను రావడానికి ఆలస్యం అవుతుందని కావున లాక్ వేయకుండా, తలుపులు దగ్గరకు మాత్రమే వేయమన్నాడు. ఈ విషయాన్ని తన వద్ద పనిచేస్తున్న ఆసిఫ్ విన్నాడు. ఇదే అదునుగా భావించిన ఆసిఫ్ తన స్నేహితులైన మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అమీర్ లను పాల వ్యాపారి అయినా సంగమేష్ ఇంటి వద్దకు పంపించాడు. అక్కడ తలుపులు దగ్గరకు మాత్రమే వేసి ఉండడంతో తలుపులు తీసుకొని లోపటికి సులువుగా వెళ్లారు. ఇంట్లో దాచి ఉంచిన మూడున్నర లక్షల రూపాయలతో పాటు ఒక ఫోన్ ను కూడా దొంగిలించి పారిపోయారు. వీరు పారిపోతున్న క్రమంలో సంగమేష్ కూతురు రిషిక వారిని గమనించింది. రాత్రి సమయంలో సంగమేశ్ ఇంటికి రావడంతో అనుమానం వచ్చిన కూతురు వెంటనే తండ్రికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. దీంతో మూడవ తారీఖున సంగమేష్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య తన బృందంతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లారు. అక్కడనుండి 5 కిలోమీటర్ల దూరం వరకు దాదాపు 130 సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దొంగతనంలో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నట్లు, వారిలో ఒకరు సంగమేశ్ వద్దనే పనిచేస్తున్నట్లు గుర్తించారు. వీరు దొంగిలించిన మొబైల్ ఫోన్ను షాపూర్ నగర్ మార్కెట్లో విక్రయించడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు వారిని ఆపారు. అనంతరం వాళ్లను ప్రశ్నించగా వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు చూపించలేకపోవడమే కాకుండా అనుమానస్పదంగా కనిపించారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారిని విచారించగా తాము దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వారి వద్ద నుండి రూ రెండు లక్షల 15 వేలు, నాలుగు మొబైల్ ఫోన్ లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. వారు దొంగిలించిన కొంత డబ్బును ఆన్లైన్ బెట్టింగ్ కు వాడుకున్నట్లు తెలిపారు. గతంలో వీరు ఆన్లైన్ బెట్టింగ్ ఆడి డబ్బు పోగొట్టుకొని ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు విచారణలో తెలిపారు. ఈ కేసును చేదించి నిరసనను పట్టుకొని వారి వద్ద నుండి రెండు లక్షల 15 వేల రూపాయలు రికవరీ చేసిన జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, డి ఎస్ ఐ శ్యాంబాబు వారి బృందాన్ని ఏసిపి నరేష్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, కానిస్టేబుళ్లు ప్రేమ్ కుమార్, నరేష్, మోహన్, రాజ్ కుమార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జులై 7 ( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్క రించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. జూలై 9న జిల్లా కేంద్రంలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హిప్నెల్లి గ్రామంలో ఘనంగా ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...

తానూర్,జూలై 07(విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని హిప్నెల్లి గ్రామాలో సోమవారం ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జెండాను ఆవిష్కరించారు,అనంతరం సురేష్ వాడ్ సాహెబ్ రావు మాట్లాడుతూ 1994 లో 59 షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఎంఆర్పీఎస్ ను గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రారంభించి దాదాపు 30సంవత్సరాల నుండి నిర్వీరమంగా పోరాటం చేసి చివరికి దేశ ప్రధాని ని ఒప్పించి కేంద్రంలో,రాష్ట్రంలో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందే లాగా కృషి చేసినందుకు గాను వారికీ కేంద్రం గౌరవ పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ తానూర్ మండల అధ్యక్షులు సురేష్ వాడ్ సాహెబ్ రావు,ముధోల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు టోంకే సూరేష్,బాలేకార్ గంగాధర్, గాడేకార్ సంగ్రామ్,గాడేకార్ ఉమకంత్, టొంకే చందు,టొంకే సాయినాథ్,బాలేకార్ చిన్న లక్ష్మణ్,తిన్నావా,టి.లక్ష్మణ్, పాల్గొన్నారు..

# గాయపడిన యువకునికి అండగా టిజి డబ్ల్యు డబ్ల్యు సి పీజేఏ సంస్థ

జన్నారం, జులై 07 (విజన్ అంధ్ర) : ప్రమాదానికి గురైన యువకుడికి టిజి డబ్ల్యు డబ్ల్యు సి పీజే ఏ సంస్థ ఆర్థిక సహాయం అందించి అండగా నిలి చింది. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన ధుమల్ల రాజ్ కుమార్ కు ఇటీవల బైక్ ఆ క్సిడెంట్ జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపకుడు కల్లెడ భూమయ్య, పోనకల్, జన్నారం ఉమ్మడి గ్రామాల వ్యవస్థాపకు డు ఎరుకల రాజుగౌడ్ వారి ఆదేశాల మేరకు టిజి డబ్ల్యు డబ్ల్యు సి పీజేఏ కమిటీ సభ్యులు సోమ వారం రోజున రాజ్ కుమార్ ఆసుపత్రి ఖర్చుల ని మిత్తం 15 వేల రూపాయలను కుటుంబ సబ్యు లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్ర ధాన కార్యదర్శి దుమ్మళ్ళ ఎల్లయ్య, మగ్రిపెల్లి అం జయ్య, మెరుగు సత్యగౌడ్, జంగ తిరుపతి, మేడి శెట్టి రవికుమార్, బోయిని శేఖర్ తదితరులు ఉన్నారు.

# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.






# మళ్లీ టీవీ షోల్లో పాల్గొంటున్న స్మృతి ఇరానీ

మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. మళ్లీ టీవీ షోల్లో నటిస్తోంది. రాజకీయాల్లోకి రాకముందు .. క్యోంకి సాస్ బీ కబీ బహు తి .. ట-వీ సీరియల్‌లో స్మృతి నటించేది. అయితే ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆమె ఆ షోకు బ్రేక్ వేసింది. ఇప్పుడు మళ్లీ క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటిస్తోంది. దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. ఏడేళ్ల పాటు- వరుసగా ఆ సీరియల్ నెంబర్ వన్ స్పాట్‌లో ఉన్నది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ నటిస్తోంది. ఫస్ట్ లుక్ డ్రెస్సులో.. స్మృతి మెరూన్ రంగు చీరలో ఉన్నది. జరీ పట్టు- బోర్డర్ ఉన్న చీరను ఆమె ధరించింది. చాలా పెద్ద సైజులో ఉన్న ఎరుపు రంగ బొట్టు- పెట్టు-కున్నది. బంగారు ఆభరణంతో పాటు- బ్లాక్ బీమ్ మంగళసూత్రాన్ని ఆమె ధరించింది. వీ ద వుమెన్ షోలో బర్కా దత్త, కరణ్ జోహార్ తో మాట్లాడుతూ తన పాత్ర గురించి ఆమె తెలిపారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటించాలన్న ఒప్పందం ఉందని, 2014లో మళ్లీ ఆ సిరీయల్ చేయాలన్న ఒప్పందం ఉంది అని, కానీ పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల టీ-వీ షో ఒప్పందాన్ని బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయాలని పీఎంవో ఆఫీసు నుంచి కాల్ రాగానే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు- ఆమె వెల్లడించారు. టీ-వీ, సినిమాల్లో నటించడం కన్నా.. దేశానికి సేవ చేయడం గొప్ప విషయం అవుతుందని రిషి కపూర్ చెప్పిన మాటల్ని ఆమె గుర్తు చేశారు.

# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.




# సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

## స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.



# కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ – చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.



## ప్రజావాణిలో వచ్చిన 152 దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ( విజన్ ఆంధ్ర) ప్రతినిధి 7 జూలై : ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ లతో కలిసి ప్రజలండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 152 అర్జీలు వచ్చినాయి. అంతకుముందు జిల్లా అధికారులతో నిర్వహించిన రివ్యూలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం మరియు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు మండలంలో పర్యటించి సానిటేషన్, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి, వనమహోత్సవం సహ అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల ప్రగతిని పర్యవేక్షించాలని అన్నారు. ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి మొత్తం 63 దరఖాస్తులు

### ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలనీ అధికారులు ఆదేశించిన కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా 07 జూలై (విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తడితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి-1 ఏరియాను సందర్శించిన డైరెక్టర్ (పా)గౌతం పొట్రూ (ఐ.ఎ.యస్)



గోదావరిఖని జూలై-07 (విజన్ ఆంధ్ర): సింగరేణి సంస్థకు డైరెక్టర్ (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ ) గా ఇటీవల భాద్యతలు స్వీకరించిన గౌతం పొట్రూ (ఐ.ఎ.యస్)మొదటిసారిగా ఆర్.జి 1 ఏరియాకు విచ్చేసిన సందర్భంగా వారికి ఆర్జీ. 1 ఏరియా జియం లలిత్ కుమార్, యస్.ఓ.టు జియం అంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ వీరారెడ్డి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానం చేసి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొదటి సారిగా వచ్చిన డైరెక్టర్ గౌతం పొట్రూ (ఐ.ఎ.యస్) ఆర్జీ. 1 ఏరియాలోని భూగర్భ గనులు మరియు ఉపరితల గని వివిధ డిపార్ట్మెంట్ లలో మొత్తం ఎంత మంది పని చేయుచున్నారు వారి వివరాలు ఉద్యోగుల మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఊరెళ్లలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



చేవెళ్ల,జులై 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధి ఊరెళ్ల వార్డులో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు గంగారం నరేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల కో. ఆర్డినేటర్ మల్లికార్జున హాజరై నేతలతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలను అందరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జహంగీర్, ఊరడి నర్సింలు, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఉప సర్పంచి విఠలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పెంటయ్య, చందు, యాదయ్య, బాయికాడి మల్లేష్, రమేశ్, సభ్యులు మహేందర్, రాము, ప్రవీణ్, మహేందర్, రాజు, అనిల్, సంజీవయ్య, జయరాజ్, అశోక్, మహ్మద్ మోయిజ్, యాదగిరి, శ్రీకాంత్, శివాజీ, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగశాలలకే పరిమితం కావద్దు....

## విద్యార్థులు సంఘ సంస్కర్తలుగా మారాలి...

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 7 ( విజన్ ఆంధ్ర ): గవర్నర్ జిష్ణు దేవ వర్మ మాట్లాడుతూ, ఈ రోజు కాకతీయ విశ్వవిద్యాలయం %శశ×××% వ స్నాతకోత్సవం విద్య, వికాసం, మరియు నూతన ఆరంభాలకు ప్రతీకగా నిలిచిందనీ ఈ కార్యక్రమం విద్యార్థుల సంకల్పానికి గుర్తింపు అని అన్నారు. మీరు కేవలం డిగ్రీ పొందలేదనీ, ఒక బాధ్యతను, ఒక ఆశయాన్ని, దేశాభివృద్ధిలో భాగస్వామిగా మారే అవకాశాన్ని స్వీకరించారనీ అన్నారు. విద్యార్థుల విజయానికి వెనుక నిలిచిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలియచేశారు.

స్నాతకోత్సవం – ఒక ముగింపు కాదు, ఒక ఆరంభం..

ఈ ఉత్సవం ముగింపు అని అనుకుంటే అది పొరపాటు. ఇది జీవితంలోని ఒక నూతన అధ్యాయానికి నాంది అని అన్నారు. మీరు ఈ రోజు విద్యార్థులుగా ఉంటే, రేపటి మార్గదర్శకులూ, ఆవిష్కర్తలూ, సమస్య పరిష్కారకులూ, సంస్కర్తలూ అవుతారనీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువతను రీసెర్చి మరియు అభివృద్ధి లో మార్పును కలిగించే శక్తిగా అభివర్ణించారు. విద్యార్థులను ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, జీవితంలో, సమాజంలో కొత్త ఆలోచనలను ప్రవేశపెడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయం స్థాపనకు యాభై సంవత్సరాలు నిండిన ఈ వేళ, ఈ విశ్వవిద్యాలయం ఉత్తర తెలంగాణలో ఉన్నత విద్యలో మార్గదర్శిగా నిలిచిందనీ, 672 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన ఈ సంస్థ 7 అనుబంధ పీజీ కళాశాలలు, 27 విభాగాలు మరియు 500కి పైగా డిగ్రీ అనుబంధ కళాశాలలతో విస్తృత పరిధి కలిగిన విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందిందనీ అన్నారు. విశ్వవిద్యాలయం 2023 లో న్యాక్ A+ గ్రేడ్ సాధించిందని, ఎన్.ఐ.ఆర్.ఆఫ్ ర్యాంకింగ్ లో 151-200 స్థానంలో ఉందని, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజ్‌కి




84వ స్థానంలో జాతీయ గుర్తింపు లభించిందని, గ్రీన్ మెట్రిక్స్‌లో దేశంలో 3వ స్థానం, తెలంగాణలో 1వ స్థానం సంపాదించింది అన్నారు. ఈ పురోగతులు వనరుల వల్ల కాదు, ఫ్యాకల్టీ, విద్యార్థులు, మరియు పరిశోధకుల సంకల్పదీర్ఘత వల్ల సాధ్యమయ్యాయనీ, డీ.ఎస్.టీ, ఐ.సీ.ఏం.ఆర్, ఐ.సీ.ఎస్.ఎస్.ఆర్, యూజీసీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల ద్వారా నిధులు సమకూరుతున్నాయనీ – ఇది విశ్వవిద్యాలయం లోని పరిశోధన నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.

విద్య అంటే సమాచారం కాదు – మనోవికాసం

"అత్యున్నత విద్య మన జీవితాన్ని సర్వతోముఖంగా సామరస్యంగా మార్చే సాధనం" అని రవీంద్రనాథ్ ఠాగూర్ పేర్కొన్న విధంగా, ఈ విశ్వవిద్యాలయం దార్శనిక విద్యా విధానాల అమలులో ముందంజలో ఉందనీ. ఎన్.ఈ.పీ-2020 ప్రకారం, స్థానిక భాషలు, ఉపాధి కలిగించే నైపుణ్యాలు, ఆవిష్కరణలు – ఇవన్నీ జీవితాన్ని నిర్మించేవనీ పేర్కొన్నారు. కోర్సుల ఆధునీకరణతో భవిష్యత్తును విశ్వవిద్యాలయం స్వాగతిస్తుందని, ఏ.ఐ మరియు ఎం.ఎల్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, న్యూట్రిషన్ సైన్స్ వంటి ప్రస్తుతానికి అత్యంత అవసరమైన కోర్సుల పరిచయం విద్యార్థుల భవిష్యత్తు సాధించే మార్గాన్ని తెరుస్తుందనీ అన్నారు. విద్యార్థుల ఉపాధి కోసం కాదు, జీవితాన్ని మౌలికంగా ఆలింబించే అభిముఖతతో కేయూ సిద్ధమవుతుంది అని అన్నారు. స్వామి వివేకానంద పేర్కొన్నట్లుగా – "బలాన్ని పెంచే విద్య, స్వతంత్రంగా నిలబెట్టే విద్య" మాత్రమే నిజమైన విజ్ఞానం అని, మహాత్మా గాంధీ చెప్పినట్టు – విద్య అనేది వ్యక్తిలో మానవతను ప్రేరేపించాలి. ఇది మనస్సు, శరీరం, ఆత్మను ఒకే విధంగా ఆలింగనం చేసేది కావాలి అని అన్నారు.

వైఫల్యాలే –విజయానికి దారులు...

ఎదురుదెబ్బలు జీవిత భాగమే అని డాక్టర్ కలాం గారు "కష్టాల ద్వారానే విజయం తియ్యగా ఉంటుంది" అన్న మాటలను గుర్తు చేసారు వైఫల్యాల నుంచి నేర్చుకోవాలనీ సందేశమిచారు. ప్రధానమంత్రి పేర్కొన్న ఐదు ముఖ్యమైన నైపుణ్యాలనీ వివరించారు. విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, సహకారం, ఉత్సుకత, కమ్యూనికేషన్ ఇవి మన జీవితానికి దిక్సూచి కావాలనీ. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగాలంటే ఈ నైపుణ్యాల అభివృద్ధి కీలకం అని అన్నారు. మనం మీరు సైన్స్‌తేజం కావచ్చు, ప్రభుత్వ ఉద్యోగి కావచ్చు, సంస్థాపకుడి కావచ్చు %-% మనం ఎంచుకునే దారిలో ఆత్మబలంతో ముందుకు సాగాలని, ప్రతి నాయకుడు, ప్రతి ఆవిష్కర్త గా మారాలని అన్నారు. విశ్వవిద్యాలయ కీర్తిని నిలబెట్టాలంటే సమాజంతో కలిసి పనిచేయాలని, మీ విజయం విశ్వవిద్యాలయ కీర్తిని ప్రతిబింబించాలనీ, మీ నైతిక విలువలతో, సేవా మనోభావంతో ముందుకు సాగితే అది కాకతీయ విశ్వవిద్యాలయానికి నిజమైన గౌరవం అని అన్నారు.

## దక్షిణాది మంత్రులతో మంత్రి తుమ్మల చర్చలు

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ): ఆయిల్ పామ్ దిగుమతులపై సుంకాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయిల్ పామ్ సాగుదారుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో నలుగురు దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో రాష్ట్ర మంత్రి తుమ్మల సంప్రదింపులు చేపట్టారు. ఆయిల్ పామ్ దిగుమతులపై ప్రస్తుత కస్టమ్స్ డ్యూటీని పెంచాలన్న అంశంపై ఈ చర్చలు జరిగాయని మంత్రి తాజాగా ఒక ప్రకనటనలో తెలిపారు. ప్రస్తుతం కేంద్రం క్రూడ్ పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల దేశీయ మార్కెట్‌లో చౌకగా దిగుమతి ఆయిల్ లభిస్తోందన్నారు. దీనివల్ల ఆయిల్ పామ్ ఉత్పత్తి చేస్తున్న దేశీయ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మిల్లర్లు, రిఫైనర్లు, రిటైల్ వ్యాపారులకు మాత్రం లాభాలు కలుగుతున్నాయని, ఇది రైతులకు అన్యాయం చేస్తోందని మంత్రి వెల్లడించారు. ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే దక్షిణాది రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని మంత్రి భావించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు, ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మిజోరం, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు ఆయన వ్యక్తిగతంగా లేఖలు పంపారు. ఆయిల్ పామ్ దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీ పెంచాలన్న డిమాండ్‌తో కేంద్రాన్ని కలవాలని, రైతుల పక్షాన గళం వినిపించాలని మంత్రి కోరారు.



అవసరమైతే దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో ప్రత్యక్షంగా సమావేశమై, ఆయిల్ పామ్ సాగు దారులకు అనుకూలంగా దిగుమతి విధానాల్లో మార్పులు చేయాలన్న డిమాండ్‌ను వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్‌కు మినిమమ్ గ్యారంటీ ప్రైస్ (MGP) రూ.25 వేలుగా నిర్ణయించాల్సిన అవసరాన్ని కూడా మంత్రి లేఖలో ప్రస్తావించారు. గతంలో మాదిరిగా క్రూడ్ పామ్ ఆయిల్ పై దిగుబడి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కోరారు. రైతుల హక్కులు, వారి జీవనోపాధి రక్షణ, దేశీయ ఆయిల్ పామ్ పరిశ్రమ స్థిరత్వం కోసం రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు.

## నూతన ఎస్సైకు సన్మానం...



తానూర్,జూలై 06(విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన తానూర్ లోని పోలీస్ స్టేషన్ లో ఇటివల నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై షేక్ జుబేర్ కు సోమవారం తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హున్గుందే పూండ్లిక్, మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్,భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మౌలాఖాన్,నాయకులు ఫూరాన్,అక్బర్ ఖాన్,అబ్దుల్ సత్తార్,అల్తాఫ్ ఖాన్, సయ్యద్ యుసుఫ్,ఫిరోజ్ ఖాన్, తదితరులు, పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం

## ప్రసంగించిన కేయూ వీసీ ప్రో. ప్రతాప్ రెడ్డి

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 7 (విజన్ఆంధ్ర): ఈ 23వ స్నాతకోత్సవం ముఖ్యంగా ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఇది యూనివర్సిటీ స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా జరుగుతుందనీ, ఈ రోజు, వివిధ విభాగాలలో డాక్టరల్ డిగ్రీలు పొందిన 387 మంది విద్యార్థులకు పట్టాలు, 564 మంది విద్యార్థులు పీజీ లో టాప్ ర్యాంకులో ఉన్న వారిని బంగారు పతకాలతో సత్కరిస్తున్నామనీ, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు మరియు తరగతి గదులలో లెక్కలేనన్ని గంటలు విద్యార్థులు కష్టపడ్డారని, జ్ఞానం పట్ల విద్యార్థుల నిబద్ధతకు ఇది నిదర్శనం అని అన్నారు. విశ్వవిద్యాలయం తరపున, యోగ్యతను గుర్తించడంలో మరియు తదుపరి తరాన్ని ప్రేరేపించడంలో కేయూ తో భాగస్వామ్యం చేసినందుకు బంగారు పతక దాతలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాననీ అన్నారు. స్నాతకోత్సవం ప్రస్తుత విజయాలను జరుపుకునే సమయం మాత్రమే కాదు, ఈ సంస్థ యొక్క ప్రయాణం, మనం ఎక్కడ ప్రారంభిం చాము, మనం ఎంత దూరం వచ్చాము మరియు ముందుకు సాగుతున్న మార్గాన్ని ప్రతిబింబించే సమయం కూడా కాకతీయ విశ్వవిద్యాలయం 1976 ఆగస్టు 19న స్థాపించబడిందినీ, ఇది తెలంగాణ ప్రాంతంలో ఉన్నత విద్య యొక్క కొత్త శకానికి నాంది పలికిందనీ. ఈ భూమిలో అభ్యాసం మరియు సంస్కృతికి పోషణకు ప్రసిద్ధి చెందిన గొప్ప కాకతీయ రాజవంశం నుండి మనం ప్రేరణను పొందాలని, దశాబ్దాల క్రితం ఉ స్మానియా విశ్వవిద్యాలయం యొక్క పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రంగా ప్రారంభం నుండి, కాకతీయ విశ్వవిద్యాలయం స్థాయి వరకు అభివృద్ధి చెందిందనీ. దాదాపు 50 సంవత్సరాలుగా, మన లక్ష్యం జ్ఞానం మరియు పాండిత్యం ద్వారా వ్యక్తులను శక్తివంతం చేయడం మరియు విద్య ద్వారా మన ప్రాంతం యొక్క సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం ప్రథమ కర్తవ్యం అని అన్నారు. 2025-26లో కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాన్ని సమీపిస్తున్నప్పుడు, మనకు వారసత్వంగా వచ్చిన వారసత్వాన్ని గుర్తుంచుకోవడం సముచితం అని, గత ఐదు దశాబ్దాలుగా, ఈ విశ్వవిద్యాలయం ఒక నూతన సంస్థ నుండి విస్తృత ప్రభావంతో సమగ్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందిందనీ. నేడు, కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో 35 విభాగాలు, 19 పీజీ అనుబంధ కళాశాలలు మరియు తెలంగాణలోని 11 జిల్లాల్లో 483 డిగ్రీ



అనుబంధ కళాశాలల నెట్‌వర్క్‌ను కలిగి ఉందనీ అన్నారు. కళలు, శాస్త్రాలు మరియు వాణిజ్యంలో సాంప్రదాయ విభాగాల నుండి విద్య, లా, ఫార్మసీ, ఇంజనీరింగ్ మరియు అభివృద్ధి చెందుతున్న రంగాలలో ప్రొఫెషనల్ ప్రోగ్రామ్‌ల వరకు విభిన్న రంగాలలో 95 అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను కేయూ అందిస్తుందని. అదనంగా, సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ వ్యక్తిగతంగా తరగతులకు హాజరు కాలేని వ్యక్తులకు 33 ప్రోగ్రామ్‌లను అందిస్తుందనీ అన్నారు. నాణ్యత పట్ల కేయూ యొక్క నిరంతర నిబద్ధత అనేక ప్రశంసలను సంపాదించి పెట్టిందనీ, విద్యాపరమైన కఠినత, మౌలిక సదుపాయాలు మరియు ప్రభావ వంతమైన విద్యార్థి మద్దతు వ్యవస్థల పట్ల మా నిబద్ధతను ప్రతిబింబించే 3.27 సీ.జీ.పీ. ఏ తో NAAC A+ అక్రిడిటేషన్‌ను కలిగి ఉండటం గర్వకారణం అని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్.ఐ.ఆర్. ఎఫ్.ర్యాంకింగ్‌లలో 151-200 స్థానంలోఉంచబడిందనీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు నిబద్ధతతో గ్రీన్ మెట్రిక్ ర్యాంకింగ్స్‌లో భారతదేశంలో 3వ స్థానంలో నిలిచినందుకు గర్విస్తున్నామనీ అన్నారు. గత ఐదు సంవత్సరాలలో, కేయూ ప్రొఫెసర్లు ప్రసిద్ధ జర్నల్స్‌లో 3,000 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలను ప్రచురించారు మరియు విశ్వవిద్యాలయం 50 కంటే ఎక్కువ పేటెంట్లను పొందిందనీ, వీటిలో ఈ సంవత్సరం జంతుశాస్త్రం మరియు ఫార్మసీ రంగాలలో రెండు కొత్త పేటెంట్లు ఉన్నాయనీ అన్నారు. నేడు, కాకతీయ విశ్వవిద్యాలయం 8 ఫ్యాకల్టీలు, 35 విభాగాలు, 19 అనుబంధ పీజీ కళాశాలలు మరియు 483 డిగ్రీ అనుబంధ కళాశాలల ద్వారా 1.48 లక్షలకు పైగా విద్యార్థులకు సేవలు అందిస్తోందనీ, విస్తృత శ్రేణి విభాగాలను కవర్ చేస్తూ 94 రెగ్యులర్ ప్రోగ్రామ్‌లు మరియు 33 దూర విద్యలో కోర్సులను అందిస్తున్నామనీ అన్నారు. అక్టోబర్ 19, 2024న వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, కేయూ గణనీయమైన పురోగతిని సాధించిందని అన్నారు. రూ.144 కోట్లు బ్లాక్ గ్రాంట్ మరియు అదనంగా రూ. 50 కోట్లు అభివృద్ధి గ్రాంట్‌గా కేటాయించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులను ప్రయోగశాలలను అప్‌గ్రేడ్ చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం కోసం ఉపయోగిస్తున్నామనీ అన్నారు..రూశా కింద, కాకతీయ విశ్వవిద్యాలయం తన పరిశోధన, ఆవిష్కరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రూ. 50 కోట్లు సేకరించిందనీ, ఈ గ్రాంట్ నాలెడ్జ్ హబ్ (K-హబ్), ఇంక్యుబేషన్ సెంటర్ మరియు ప్రాధాన్యతా రంగాలలో ఐదు బహుళ విభాగ పరిశోధన కేంద్రాల స్థాపనకు మద్దతు ఇస్తుందనీ. ఈ చొరవలు అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించడం, వ్యవస్థాపకతను ప్రోత్సహించడం మరియు అంతర్ విభాగ సహకారాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయనీ, ఈ నిధులు 32 ప్రధాన వ్యక్తిగత పరిశోధన ప్రాజెక్టులకు కూడా మద్దతు ఇస్తాయనీ, ఇవి విశ్వవిద్యాలయం యొక్క విద్యా నైపుణ్యాన్ని సాధించే లక్ష్యంతో మరియు సామాజిక ప్రభావాన్ని కలిగి ఉంటాయనీ అన్నారు. శాస్త్రీయ పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం లాంటి వాటికి ప్రతిబింబంగా, 2025 ఆగస్టు 19-21 వరకు తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహించడం కేయూ కు గౌరవమని అన్నారు. ఈ స్వర్ణోత్సవ దార్శనికతలో భాగంగా, కేయూ అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ప్రతిపాదించిందని, వీటిలో, అత్యాధునిక తరగతి గదులు మరియు పరిశోధన కేంద్రాలను కలిగి ఉండే హబ్ లను ఏర్పాటు చేయడం, పి.వి. నరసింహారావు పరిశోధన మరియు జ్ఞాన అంతర్విభాగ పరిశోధనలను ప్రోత్సహించడానికి ఒక సెంటర్ ను ప్రారంభించడం, మహిళల విద్యకు మద్దతు ఇవ్వడానికి 1000 మంది సామర్థ్యం గల బాలికల హాస్టల్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సెంటెనరీ బ్లాక్ లాంటివి ముఖ్యమైనవి అని అన్నారు

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జులై 7 విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం కేంద్రాన్ని నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని అన్ని రిజిస్టర్లు, భద్రతా ప్రమాణాలను ఆమె సమీక్షించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గోదాం భద్రత నిరంతరంగా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం గోదాం ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, సిబ్బంది రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.